శుక్రవారం
04 ఏప్రిల్
2025

పేజీలు : 06
సంపుటి : 04
సంచిక : 126

TELTEL/2021/81079

ఆంధ్రప్రదేశ్

తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

ఎడిటర్ : అనిల్ కుమార్

హైదరాబాద్ | CIRCULATED FROM TELANGANA AND ANDRAPRADESH



B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231

RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com

కావలెను

విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.

సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.

సంప్రదించుటకు : 7702866885, 9059324231




## వైకాపా కుటిల రాజకీయాలపై

# అప్రమత్తంగా ఉండాలి

- పాస్టర్ ప్రవీణ్ మరణంపై దమారమే ఇందుకు నిదర్శనం
- పల్లె నిద్రతో ప్రజా సమస్యలు గుర్తించండి
- కేబినేట్ భేటీ తరవాత మంత్రులతో సిఎం చంద్రబాబు

**అమరావతి,అక్షరవిజేత :** రాజకీయ లబ్ధి కోసం బట్టకాల్చి మీద వేసే చర్యలకు వైకాపా దిగుతో ందని, ఇలాంటి వాటిపట్ల అప్రమత్తంగా ఉండాలని మంత్రులను సిఎం చంద్రబాబు హెచ్చరించారు. అలాగే పల్లె నిద్రతో ప్రజల సమస్యలు తెలుసుకోవా లన్నారు. ఇకపోతే పాస్టర్ ప్రవీణ్ మరణం విషయంలో ప్రభుత్వానికి చెడ్డపేరు తేవాలని వైసీపీ చూస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విమర్శించారు. కేబినెట్ సమావేశం అనంతరం మంత్రులతో ప్రత్యేకంగా భేటీ అయిన సీఎం.. పలు రాజకీయ అంశాలను ప్రస్తావించారు. ప్రవీణ్ మరణానికి సంబంధించి సీసీ కెమెరాల్లో ఒక్కో అంశం బయటకు వస్తోందన్నారు. ప్రవీణ్ డెత్ మిస్టరీ ఛేదనలో సీసీ కెమెరాలది కీలక పాత్ర అని చెప్పుకొచ్చారు. మనం అప్రమత్తంగా లేకుంటే.. బాబాయ్ గొడ్డలి, కోడికత్తి, గులకరాయి తరహాలో అన్నీ మనపైనే వేస్తారని అన్నారు. చేసిన మంచి చెప్పుకోవడానికి ఇబ్బందులు పడుతుంటే లేని నిందలు మనపై వేసే కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. సోషల్ మీడియాలో మంచి ఉద్దేశంతో పోస్టులు పెడుతుంటే వాటిని వక్రీకరించి చెడు సందేశాలను వ్యాప్తి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నింటిపై అప్రమత్తంగా ఉంటూ కుట్రలను తిప్పికొడదామని

వివరాలు 2లో

# రాజ్యసభకు చేరిన వక్ఫ్ సవరణ బిల్లు

- సభలో ప్రవేశపెట్టిన కేంద్రమంత్రి కిరణ్ రిజిజు
- సుదీర్ఘ చర్చ అనంతరం ఓటింగ్
- బిల్లు రాజ్యాంగంపై దాడి అన్న సోనియా



**న్యూఢిల్లీ,అక్షరవిజేత :** సుదీర్ఘ చర్చ తర్వాత లోక్‌సభలో ఆమోదం పొం దిన వక్ఫ్ సవరణ బిల్లును కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు గురువారం ఎగువసభలో ప్రవేశపెట్టారు. అనంతరం దీనిపై చర్చ ప్రారంభించారు. ఈ బిల్లుపై

వివరాలు 2లో

# పవన్ కళ్యాణ్‌తో నాగబాబు భేటీ

- అన్నకు శుభాకాంక్షలు తెలిపిన తమ్ముడు



**అమరావతి,అక్షరవిజేత :** ఆంధ్రప్ర దేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను గురువారం జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ నాగబాబు మర్యాదపూర్వకంగా కలిశా రు. విజయవాడలో వీరిద్దరూ ప్రత్యేకంగా సమా వేశం అయ్యారు. అయితే, ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత నాగబాబుకు డిప్యూటీ సీఎం పవన్ శుభాకాంక్షలు తెలియజేశా రు. కాగా, ఇటీవల ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీగా ఎన్నికై న కొణిదెల నాగబాబు.. ఏప్రిల్ 2వ తేదీ నాడు ప్రమాణ స్వీకారం చేశారు. బుధవారం మధ్యా హ్నం ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన నాగబాబుకు మెగాస్టార్ చిరంజీవి శు భాకాంక్షలు తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ విధాన పరిషత్ సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేసిన తమ్ముడు నాగబాబుకి అన్నయ్య, వదిన ఆత్మీయ అభినందనలు, ఆశీస్సులు తెలియజేస్తున్నామని ఎక్స్ వేదికగా రాసుకొచ్చారు.



# థాయ్‌లాండ్, శ్రీలంకలో పర్యటన

- బ్యాంకాక్ చేరుకున్న ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 03:** ప్రధాని మోడీ బ్యాంకాక్ చేరుకున్నారు. అక్కడ ఘనస్వాగతం లభించింది. రెండు దేశాల పర్యటన కోసం గురువారం బయల్దేరి వెళ్లారు. గురువారం నుంచి థాయ్‌లాండ్, శ్రీలంకలో పర్యటించ నున్నారు. థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్ ఎయిర్‌పోర్టులో దిగగానే మోడీకి ఘనస్వాగతం లభించింది.

వివరాలు 2లో

# మంగళగిరిని అద్భుతంగా అభివృద్ధి చేస్తా...

- క్రమంగా వరుసగా అభివృద్ధి కార్యక్రమాలు
- ఉండవల్లిలో మన ఇల్లు -మన లోకేష్ కార్యక్రమం
- దంపతులకు తొలిగా శాశ్వత నివాస పట్టా అందచేత
- అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేస్తామని లోకేశ్ హామీ



**గుంటూరు,అక్షరవిజేత :** యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీలో భాగంగా మం గళగిరి నియోజకవర్గంలోని తాడేపల్లి మండలం ఉండవల్లిలో సీతామహాలక్ష్మికి మంత్రి నారా లోకేష్ ఇంటి పట్టా అందించారు. గురువారం మంగళగిరి నియోజకవర్గం ఉండవల్లిలో మన ఇల్లు మన లోకేష్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా రాజమండ్రి

వివరాలు 2లో



## కాకాణికి హైకోర్టులో

# ఎదురుదెబ్బ

**చర్యలు తీసుకోకుండా అడ్డుకోలేమన్న కోర్టు**

**అమరావతి,ఏప్రిల్ 03:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి హైకోర్టులో మరోసారి ఎదురుదెబ్బ తగిలింది.. కాకాణిపై తొందరపాటు- చర్యలు తీసుకోకుండా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయలేమని పేర్కొంది హైకోర్టు.. కాకాణి ముందస్తు బెయిల్, క్వాష్ పిటిషన్లు విచారించిన ఏపీ హైకోర్టు .. తెల్లారాయి అక్రమ రవాణాకి సహకరిచటంతో పాటు ఎస్సీ ఎస్టీ కేసును కాకాణిపై పొదలకూరు పోలీసులు నమోదు చేశారు.. అయితే, కాకాణి పిటిషన్ కు విచారణ అర్హత లేదని వాదించారు అడ్వొకట్ జనరల్.. ఎస్సీ ఎస్టీ కేసులో మొదట స్పెషల్ కోర్టు కి వెళ్ళాలన్న ఏజీ.. కాకాణి నేరుగా హైకోర్టులో పిటిషన్ వేశారని.. ఆ పిటిషన్ కు విచారణ అర్హత లేదని వాదించారు..

వివరాలు 2లో

# స్థాయిని మరచి మాట్లాడుతున్న లోకేశ్

- జగన్‌పై అడ్డగోలు విమర్శలను సహించేది లేదు
- ఘాటుగా హెచ్చరించిన మాజీమంత్రి అంబటి



**అమరావతి,అక్షరవిజేత :** నారా లోకేష్ అవకాశం వచ్చినప్పుడల్లా స్థాయిని మించి మాట్లాడుతు న్నారని మంత్రి నారా లోకేష్‌పై మాజీ మంత్రి అంబటి రాంబాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.. వైఎస్ జగన్ పై ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు.. కళ్లు నెత్తి మీదకి ఎక్కి... వాపును బలుపు అనుకుని ఒళ్లు బలిసి లోకేష్ మాట్లాడుతున్నాడు.. లోకేష్ నీ స్థాయి ఏంటో తెలుసుకో.. 2019లో పార్టీ ఓడిపోవడానికి మీరు కూడా ఒక కారణం అని గుర్తుంచు కోండి.. తెలుగుదేశం పార్టీకి 23 సీట్లు వస్తే మీరు ఓడిపోయారు.. కూటమికి 164 సీట్లు వస్తే మీరు గెలిచారు అని వ్యాఖ్యానిం చారు.. అబద్ధాలు ఆడటంలో లోకేష్.. చంద్రబా బును మించిపోయాడు అని ఎద్దేవా చేశారు.. జగన్ తెచ్చిన కంపెనీలను లోకేష్ ఆయనే తెచ్చానని చెప్పుకుంటున్నాడు.. జగన్ తెచ్చిన కంపెనీలకు లోకేష్ శంకుస్థాపన చేస్తున్నాడు.. దావోస్ వెళ్లి చంద్రబాబు, లోకేష్ ఏం కంపెనీలు తెచ్చారు? అని ప్రశ్నించారు. చంద్రబాబు 52 రోజులు పాటు జైలుకి వెళ్లిన ప్రిజనరి అని లోకేష్ గుర్తుపెట్టుకోవాలని అంబటి సెటైర్లు వేశారు.. మీ సహచర మంత్రివర్గ సభ్యులు.. నీ గురించి ఏం చెప్పుకుంటున్నారో ముందు తెలుసుకోవా లన్న ఆయన.. జగన్ కి జెడ్ ప్లస్ సెక్యూరిటీ ఇచ్చామని లోకేష్ చెప్తున్నా డు.. జగన్ మిర్చి యార్డుకు వచ్చినప్పుడు పోలీసులు సెక్యూరిటీని కల్పించలేదు.. జగన్ ప్రజల్లోకి వస్తే మా సెక్యూరిటీ ఆపలేదు అది గుర్తుపెట్టుకోండి అని హెచ్చరించారు.. మద్దతు

వివరాలు 2లో



# మద్యం కుంభకోణం కేసు

**అమరావతి,అక్షరవిజేత :** మద్యం కుంభకోణం కేసులో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ఎదురు దెబ్బ తగిలింది. మిథున్ రెడ్డి దాఖ లు చేసిన ముందస్తు బెయిల్ పిటిష న్‌ను ధర్మాసనం డిస్మిస్ చేసింది. వైసీపీ హయాంలో భారీ మద్యం కుంభకోణం జరిగిన సంగతి తెలిసి ందే. దీనిపై గతేదాడి సెప్టెంబరు 23న సీఐడీ పోలీసులు

వివరాలు 2లో

# తిరుపతి-పళని బస్ సర్వీస్ ప్రారంభం

- పుణ్యక్షేత్రాల సందర్శనకు మంచి అవకాశం - మంగళగిరిలో ప్రారంభించిన డిప్యూటి సిఎం పవన్



**అమరావతి,ఏప్రిల్ 03 :** తిరుపతి - పళని బస్సు సర్వీసును డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ ప్రారంభో త్సవం చేశారు. భక్తుల అవసరాలను అర్థం చేసుకున్నాను.. అందుకే తిరుపతి-పళని బస్సు సర్వీసును ప్రారంభిస్తున్నాం అన్నారు.. మంగళగిరి జనసేన కార్యాల యంలో తిరుపతి - పళని బస్సు సర్వీస్ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహిం చారు.. ముఖ్య అతిథిగా డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ హాజరుకాగా.. ఈ కార్యక్రమంలో మంత్రి రాంప్రసాద్ రెడ్డి, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ, ఎండీ ద్వారకా తిరుమలరావు పాల్గొన్నారు.. కార్యక్రమంలో భాగంగా జ్యోతి ప్రజ్వలన చేసిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు వేద ఆశీర్వచనం చేశారు వేద పండితులు.. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్

వివరాలు 2లో



## థాయ్‌లాండ్, శ్రీలంకలో పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

థాయ్‌లాండ్ అధికారులతో పాటు భారతీయులు భారీ స్వాగతం పలికారు. తొలుత రెండు రోజుల పాటు థాయ్‌లాండ్‌లో మోడీ పర్యటించనున్నారు. థాయ్‌లాండ్‌లో 6వ బిమ్‌స్టెక్ శిఖరాగ్ర సమావేశంలో మోడీ పాల్గొనన్నారు. పర్యటనలో భాగంగా థాయ్‌లాండ్ ప్రధాని పేటోంగ్‌టార్న్ షినవత్రాతో కూడా భేటీ అయి ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించనున్నారు. ఇక సాయంత్రం బిమ్‌స్టెక్ సదస్సులో మోడీ పాల్గొంటారు. ఈ సదస్సులో భారత్‌తో పాటు- థాయ్‌లాండ్, బంగ్లాదేశ్, శ్రీలంక, నేపాల్, మయన్మార్, భూటాన్ దేశాల అధినేతలు పాల్గొననున్నారు. ఇక ఈ సదస్సులో సాంకేతిక, ఆర్థిక సహకారంపై చర్చించనున్నారు.

## స్థాయిని మరచి మాట్లాడుతున్న లోకేశ్

(మొదటి పేజీ తరువాయి)

ధరతో మిర్చి ఒక బస్తా ప్రభుత్వం కొనుగోలు చేస్తే నేను మీకు నమస్కారం చేస్తాను అన్నారు.. ఇక, మద్యపాన ప్రియులంతా చంద్రబాబుని తిట్టుకుంటున్నారు.. చంద్రబాబు అందించే 99 రూపాయల మద్యం తాగగానే అరగంటలో దిగిపోతుందట అని కామెంట్ చేశారు. మరోవైపు.. వక్ఫ్ బోర్డ్ బిల్లు రాజ్యాంగ విరుద్ధమైనది అందుకే మేం వ్యతిరేకించామని అంబటి రాంబాబు స్పష్టం చేశారు..

## వల్లభనేని వంశీకి ఊరట

### - ముందస్తు బెయిల్ ఇచ్చిన నూజివీడు కోర్టు

**విజయవాడ,03:** వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి నూజివీడు కోర్టులో ఊరట దక్కింది.. వల్లభనేని వంశీ మోహన్‌కి ముందస్తు బెయిల్ మంజూరు చేసింది.. మల్లవల్లి భూముల్లో తమకు రావాల్సిన పరిహారం వల్లభనేని వంశీ తనకు అనుకూలంగా ఉన్న వారికి ఇప్పించారని వంశీపై కేసు నమోదు చేశారు హనుమాన్ జంక్షన్ పోలీసులు.. అయితే, ఈ కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వాలని పిటిషన్ వేశారు వల్లభనేని వంశీ.. ఇక, దీనిపై విచారణ జరిపి ముందస్తు బెయిల్ ఇచ్చింది నూజివీడు కోర్టు..అయితే, వల్లభనేని వంశీకి ముందస్తు బెయిల్ వచ్చినా.. ఆయన జైలులోనే గడపాల్సిన పరిస్థితి.. మరికొన్ని కేసుల్లో వల్లభనేని వంశీ రిమాండ్ ఖైదీగా ఉన్నారు.. ఇక, వంశీ బెయిల్ పిటిషన్ పై రేపు తీర్పు ఇవ్వనుంది విజయవాడలోని జిల్లా కోర్టు.. ఆత్కూరులో 8 ఎకరాలు కబ్జా చేశారని వంశీపై కేసు నమోదు చేశారు పోలీసులు.. ఈ కేసులో బెయిల్ ఇవ్వాలన్న వంశీ పిటిషన్ పై విచారణ పూర్తి కాగా.. రేపు తీర్పు ఇవ్వనుంది జిల్లా కోర్టు.. మరోవైపు.. గన్నవరం టీ-డీపీ కార్యాలయంపై దాడి కేసులో ఏ1గా ఉన్న వల్లభనేని వంశీ ప్రధాన అనుచరుడు రంగా రెండో రోజు కస్టడీ పూర్తి అయ్యింది.. ఉదయం నుంచి సాయంత్రం వరకు రంగాను విచారించారు సీఐడీ అధికారులు.. దాడి వెనుక ఉన్న వారి పాత్రపై సీఐడీ అధికారులు అడిగిన ప్రశ్నలకి తనకు గుర్తు లేదని తెలియదనే రంగా సమాధానాలు ఇచ్చినట్టు- సమాచారం.. ఇక, రేపటితో రంగా కస్టడీ ముగిసిపోనుంది.

## మద్యం కుంభకోణం కేసు

(మొదటి పేజీ తరువాయి)

కేసు నమోదు చేశారు. దీంతో కేసులో తన పేరు చేర్చి ఎక్కడ అరెస్టు చేస్తారేమో అనే భయంతో హైకోర్టును ఎంపీ మిథున్ రెడ్డి ఆశ్రయించారు. తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. అలాగే మధ్యంతర ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ అనుబంధ పిటిషన్ సైతం వేశారు. అయితే దీనిపై మార్చి 24న హైకోర్టులో వాదనలు జరిగాయి. ఇరువర్గాల వాదనలు విన్న ధర్మాసనం తీర్పును ఏప్రిల్ 3కి వాయిదా వేసింది. ఈ మేరకు మిథున్ రెడ్డి వేసిన పిటిషన్‌ను కొట్టి వేస్తూ తీర్పు వెలువరించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైసీపీ అధికారంలో ఉన్న ఐదేళ్లపాటు అన్ని ప్రభుత్వ శాఖలూ విధ్వంసం అయిన సంగతి తెలిసిందే. ఇదే క్రమంలో ఎక్సైజ్ శాఖలోనూ అనేక అక్రమాలు చోటుచేసుకున్నాయి. ప్రభుత్వమే మద్యం షాపులు తెరిచి విక్రయాలు చేపట్టింది. ఇష్టం వచ్చిన వారికి టెండర్లు కేటాయించింది. అలాగే వైసీపీ నేతలే మద్యం తయారు చేసి షాపులకు తరలించి వేల కోట్లు- గడించారని పెద్దఎత్తున ఆరోపణలు వచ్చాయి. మద్యం దుకాణాల్లో ఆన్ లైన్ నగదు చెల్లింపులు చేయకుండా నేరుగా డబ్బులు తీసుకుని ప్రభుత్వ ఖజానాకు గండికొట్టారని, మద్యం సరఫరాలోనూ అనేక అవకతవకలు జరిగాయని ఆరోపణలు గుప్పుమన్నాయి. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత సీఐడీ అధికారులు కేసు నమోదు చేశారు. అయితే ఈ కేసులో పిటిషనర్‌ను నిందితుడిగానే చేర్చలేదని, ఆయనకు ఎలాంటి నోటీ-సు ఇవ్వలేదని, విచారణకు హాజరుకావాలని ఆదేశించలేదని సిద్ధార్థ లూథ్రా వెల్లడించారు. ఎఫ్ఐఆర్‌లో ఎంపీ పేరు లేదని, అపరిపక్వ దశలో ఉన్న కేసులో ముందస్తు బెయిల్ పిటిషన్ వేశారని పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ప్రత్యేక అధికారిగా ఉన్న సత్యప్రసాద్ ఇచ్చిన 164 స్టేట్‌మెంట్ ఆధారంగా మిథున్‌రెడ్డిని మద్యం కుంభకోణం కేసులో నిందితుడిగా చేర్చబోతున్నారని వచ్చిన మీడియా కథనాలు ఆధారంగా బెయిల్ కోరారని పేర్కొన్నారు. అలా ముందస్తు బెయిల్ కోరడానికి వీల్లేదని లూథ్రా స్పష్టం చేశారు. ఇరువర్గాల వాదనలు విన్న న్యాయమూర్తి జస్టిస్ టి.మల్లికార్జునరావు.. పిటిషనర్‌ను ఏప్రిల్ 3 వరకూ అరెస్టు చేయవద్దని ఆదేశాలు జారీ చేశారు. అలాగే తీర్పును ఏప్రిల్ 3కి వాయిదా వేశారు.

## వైకాపా కుటిల రాజకీయాలపై అప్రమత్తంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలను ఆప్కాస్ ద్వారా దుర్వినియోగం చేసిందని విమర్శించారు. విచ్చలవిడి నియామకాలతో వ్యవస్థలను నాశనం చేశారన్నారు. ఒక టీటీడీలోనే 4వేల మంది ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులున్నారని తెలిపారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలకు సరైన విధివిధానాలు అవసరమన్నారు. కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసి ఔట్ సోర్సింగ్ నియామకాలను సక్రమ పద్ధతికి తీసుకొద్దామని తెలిపారు. స్వర్ణ గ్రామం పేరుతో ఉన్నతాధికారులు పల్లె నిద్ర చేయాలి అని సీఎం ఆదేశించారు. ఉన్నతాధికారులు 3 రోజులు, 2 రాత్రులు పల్లెనిద్ర చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమానికి పల్లెనిద్ర, పల్లె వెలుగు, స్వర్ణ గ్రామం పేర్లు పరిశీలన చేయాలన్నారు. ఇరుగుపొరుగు రాష్ట్రాలతో పోలిస్తే ఏపీ ఇచ్చే సంక్షేమ పథకాలు నాలుగు రెట్లు అధికమని చెప్పుకొచ్చారు. ఇంత చేసి సరైన ప్రచారం చేసుకోలేక పోతున్నాం అని కేబినెట్ అనంతరం సీఎం అన్నట్లు- తెలుస్తోంది. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కర్మయోగి-ట్రైనింగ్ ప్రోగ్రామ్‌పై కేబినెట్‌లో చర్చించారు. విజన్ 2047పైన మంత్రులతో చర్చించారు. శాఖలకు స్వయంప్రతిపత్తి కల్పించే దిశగా ఆప్కాస్‌ను ఎలా వినియోగించాలి, ఆప్కాస్ పైన మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు- చేసే యోచనపై క్యాబినెట్‌లో సుదీర్ఘంగా చర్చించినట్లు- తెలుస్తోంది. ఋషికొండ ప్యాలెస్‌ను వినియోగంలోకి ఎలా తీసుకురావాలి అనే అంశంపై చర్చించాలని తెలిపారు. మంత్రులు, ప్రజా ప్రతినిధులు ఋషికొండ ప్యాలెస్‌ను సందర్శించి అభిప్రాయలు చెప్పాలని మంత్రులతో ముఖ్యమంత్రి అన్నారు.

## రాజ్యసభకు చేరిన వక్ఫ్ సవరణ బిల్లు

(మొదటి పేజీ తరువాయి)

బుధవారం లోక్‌సభలో 14 గంటలకు పైగా చర్చ జరిగింది. విపక్షాల ఆరోపణలు, అధికారపక్షం కౌంటర్లతో సభ వాడీవేడిగా సాగింది. అనంతరం ఓటింగ్ పక్రియ నిర్వహించగా. బిల్లుకు అనుకూలంగా 288 మంది, వ్యతిరేకంగా 232 మంది సభ్యులు ఓటు వేశారు. 56 ఓట్ల తేడాతో ప్రతిపక్షాల అభ్యంతరాలు వీగిపోయాయి. రాజ్యసభలోనూ దీనిపై చర్చ కోసం 8 గంటలు కేటాయించారు. అవసరమైతే సమయాన్ని పెంచనున్నారు. అనంతరం ఓటింగ్ చేపడతారు. ఎగువ సభలోనూ అధికార ఎన్డీయేకు స్వల్ప ఆధిక్యం ఉండటంతో బిల్లు గట్టెక్కడం లాంఛనమే అనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఉభయ సభల్లో ఆమోదం పొందిన అనంతరం రాష్ట్రపతి సంతకంతో ఇది చట్టంగా మారనుంది. లోక్‌సభలో వక్ఫ్ సవరణ బిల్లు ఆమోదం పొందడంపై కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ తీవ్రంగా స్పందించారు. రాజ్యాంగంపై నిస్సిగ్గుగా దాడి జరిగిందని అభిప్రాయపడ్డారు. గురువారం రాజ్యసభలోకి వెళ్లే ముందు సోనియాగాంధీ మీడియాతో మాట్లాడారు. సమాజంలో శాశ్వత విభజనను తీసుకొచ్చేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని.. అందులో భాగంగానే వక్ఫ్ బిల్లును ఆమోదించినట్లు-గా వ్యాఖ్యానించారు. దిగువ సభలో బిల్లును బుల్డోజర్ చేశారని చెప్పారు. అలాగే వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లును కూడా రాజ్యాంగాన్ని అపహాస్యం చేసేందుకే సభలోకి తీసుకొస్తున్నారని సోనియాగాంధీ ధ్వజమెత్తారు. మోడీ నిర్ణయాలు కారణంగా దేశం అగాధంలోకి నెట్టబడుతోందని.. ఈ నిర్ణయాలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాజ్యాంగం కాగితంపైనే ఉంటుంది.. అందుకే దాన్ని బుల్డోజర్ చేయడమే బీజేపీ లక్ష్యమని పేర్కొన్నారు. న్యాయం కోసం ఎంపీలంతా కలిసి పోరాడాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఇక పార్లమెంట్ ఉభయ సభల్లో ప్రతిపక్షాలకు మాట్లాడే అవకాశమే ఇవ్వడం లేదని.. తరచుగా గందరగోళం సృష్టిస్తున్నారని ఆరోపించారు. వక్ఫ్ సవరణ బిల్లుకు లోక్‌సభలో ఆమోదం లభించింది. బుధవారం బిల్లుపై పార్లమెంట్‌లో వాడీవేడీగా చర్చ జరిగింది. దాదాపు 12 గంటల పాటు- అధికార-ప్రతిపక్ష సభ్యులు ప్రసంగించారు. అర్ధరాత్రి దాటిన తర్వాత బిల్లు ఆమోదం కోసం లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా ఓటింగ్ నిర్వహించారు. బిల్లుకు అనుకూలంగా ఓటింగ్ పడడంతో ఆమోదం పొందింది. బిల్లుకు అనుకూలంగా 282 మంది ఓటు- వేయగా.. 232 మంది సభ్యులు బిల్లును వ్యతిరేకించారు. ఇక గురువారం ఈ బిల్లు రాజ్యసభకు రానుంది. ఇక్కడ కూడా దాదాపు 8 గంటల పాటు-చర్చ జరగనుంది. వక్ఫ్ పాలకవర్గాల్లో మరింత పారదర్శకత, జవాబుదారీతనం పెంచుతూ పాలనలో మహిళల భాగస్వామ్యం తప్పనిసరి చేసేలా ఈ కొత్త బిల్లును కేంద్రం తీసుకొచ్చింది. ఈమేరకు 1995 నాటి వక్ఫ్ చట్టంలో దాదాపు 40 సవరణలు చోటుచేసుకోనున్నాయి. ముస్లిం సమాజం నుంచి వస్తున్న డిమాండ్ల మేరకే ఈ మార్పులు చేస్తున్నట్లుప్రభుత్వ వర్గాలు చెప్పాయి. ఈ బిల్లును గతేడాది ఆగస్టులోనే కేంద్రం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. అప్పుడు దీనిపై విపక్షాల నుంచి పెద్దఎత్తున వ్యతిరేకత రావడంతో దీనిని సంయుక్త పార్లమెంటరీ కమిటీ-(జేపీసీ) పరిశీలనకు పంపింది. ఈ కమిటీ పలు ప్రతిపాదనలతో బిల్లుకు ఆమోదం తెలిపింది.

## మంగళగిరిని అద్భుతంగా అభివృద్ధి చేస్తా...

(మొదటి పేజీ తరువాయి)

గోవిందు, సీతామహాలక్ష్మి దంపతులకు ఉండవల్లిలో తొలి శాశ్వత ఇంటి పట్టాను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కుప్పం, హిందూపూర్ లాగా మంగళగిరిని టిడిపి కంచుకోటగా నిర్మిస్తానని అన్నారు. ఈరోజు కూటమి ప్రభుత్వంలో పేదలందరికీ ఉచితంగా ఇంటి పట్టాలు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.. దశాబ్దాలుగా నివాసం ఉంటున్న చోటే పట్టాలు ఇవ్వాలని కోరారు.. మొదటి విడతగా మూడు వేల మందికి ఇంటి పట్టాలు ఇస్తున్నామన్నారు. అయితే, తాను మొదటిసారి మంగళగిరిలో పోటీచేసి ఓడిపోయా.. మొదటి రోజు బాధపడినా మరుసటి రోజు నుంచి ప్రజల మనసులు గెలవాలని పని చెయ్యడం మొదలు పెట్టానని మంత్రి లోకేష్ వెల్లడించారు. 2024లో నన్ను గెలిపించాలని కోరా.. ఎవరూ ఊహించని విధంగా రికార్డు మెజారిటీతో నన్ను గెలిపించారు అని మంత్రి నారా లోకేష్ తెలిపారు. స్వచ్ఛ మంగళగిరి పేరుతో దేశంలో ఈ నియోజకవర్గాన్ని నెంబర్ వన్ గా తయారు చేయాలని పని చేస్తున్నాను.. మంగళగిరి లక్ష్మీనరసింహ స్వామి ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మంగళగిరిలో అత్యంత ఆధునిక వసతులతో వంద పడకల ఆసుపత్రి నిర్మిస్తాం.. ప్రభుత్వ నిధులతో పాటు దాతల సహకారంతో అభివృద్ధి పనులు చేపడతానని అన్నారు. మంగళగిరి చేనేతలు, స్వర్ణకారుల కోసం ప్రత్యేక నిర్మాణాలు చేపడతామని నారా లోకేష్ పేర్కొన్నారు. రాష్ట్రంలో జేసీబీ పాలన పోయి పేదలకు పట్టాలిచ్చే ప్రభుత్వం వచ్చిందని మంత్రి నారా లోకేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 10నెలల్లో మంగళగిరిలో తొలి పట్టాకు శ్రీకారం చుట్టామన్నారు. లోకేష్ గెలిస్తే మంగళగిరిలో ఉన్న ఇళ్లు పీకేస్తారంటూ చేసిన అసత్య ప్రచారం నోర్లు 10 నెలల్లో మూయించామని తెలిపారు. మూడు దశల్లో అన్ని సమస్యలు పరిష్కారం చేసి తీరుతామని స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసే కీలక హామీ మంగళగిరి నుంచి ప్రారంభిస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. తొలిదశలో 3 వేల మందికి మంగళగిరిలోనే ఇళ్ల పట్టాలు, బట్టలు పెట్టి మరీ అందిస్తున్నామన్నారు. అధికారంలో లేనప్పుడే సొంత ఖర్చులతో 26 సంక్షేమ పథకాలు అందచేశామని అన్నారు. స్వచ్ఛ మంగళగిరి పేరిట స్వచ్ఛతలో మంగళగిరి దేశంలో మొదటి స్థానంలో ఉండేలా కృషి చేస్తున్నామన్నారు. ఇటీ-వల మంత్రివర్గంలో ఆమోదం పొందిన 100 పడకల ఆసుపత్రికి త్వరలో శంకుస్థాపన చేస్తామన్నారు. కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాల సాయంతో 50కి పైగా పథకాలు మంగళగిరిలో అమలయ్యేలా చర్యలు చేపట్టామన్నారు. అన్ని రంగాల్లో మంగళగిరిని నెంబర్ 1 స్థానంలో నిలబెట్టేందుకు స్థానిక ఎమ్మెల్యేగా కృషి చేస్తున్నానని తెలిపారు. రెడ్ బుక్ కోసం పోలీసులు పనిచేస్తే తప్పేముందని మంత్రి ప్రశ్నించారు. చట్టవిరుద్ధంగా పని చేసిన వారిని రెడ్ బుక్‌లో చేర్చుతామని నాడు చెప్పా.. ఇప్పుడు పోలీసులు చట్ట ప్రకారం పనిచేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం పోయి తిరిగి అంబేద్కర్ రాజ్యాంగం అమలవుతోందన్నారు. రెడ్ బుక్ దెబ్బకి ఒకరికి గుండెపోటు వస్తే మరొకరు చెయ్యి విరకొట్టుకున్నారంటూ వ్యాఖ్యలు చేశారు. వైసీపీ కుట్రల పట్ల ప్రభుత్వంతో ప్రజలూ అప్రమత్తంగా ఉండాలన్నారు. కుల, మత ప్రాంత విద్వేషాలు రెచ్చగొట్టడంలో వైసీపీ నేతలు ఆరితేరారని మండిపడ్డారు. అందుకే ఫాస్టర్ ప్రవీణ్ మరణం దర్యాప్తుపై ఆయన కుటుంబసభ్యులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నా, వైసీపీ రాజకీయ లబ్ది పొందాలని చూస్తోందన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని కుట్రలకు ఆ పార్టీ వెనుకాడదన్నారు. సొంత తల్లి, చెల్లికి సమాధానం చెప్పుకోలేని జగన్ ఇక ప్రజలకు ఏం చెప్తారని ప్రశ్నించారు. విజనరీ, పిజనరీకి తేడా ప్రజలు గమనిస్తున్నారన్నారు. విజనరీ భవిష్యత్తు తరాలు గురించి ఆలోచించి ఇప్పటి నుంచే కార్యాచరణ రూపొందిస్తారన్నారు. నాడు కంప్యూటర్‌లు అన్నం పెడతాయా అని విమర్శించిన వాళ్ళు ఉన్నారని అన్నారు. 90వ దశకంలో చంద్రబాబు ఏం చేశారో ఇప్పుడు చాలా మంది సమీక్షిస్తున్నారన్నారు. పీజనరీ చూపు ఎప్పుడు జైలు వైపు, విధ్వంసం వైపే ఉంటు-ంది కాబట్టి పీ4 ఫలాలు తెలియవంటూ మంత్రి లోకేష్ వ్యాఖ్యలు చేశారు. కాగా.. మంగళగిరిలో దశాబ్దాల సమస్యకు 10 నెలల్లో పరిష్కారం చూపారు మంత్రి లోకేష్. మొదటి విడతలో ప్రభుత్వ స్థలాల్లో నివసిస్తున్న 3 వేలమందికి శాశ్వత పట్టాలు అందజేయనున్నారు. స్వయంగా లబ్ధిదారుల నివాసానికి వెళ్లి పట్టా అందజేసేలా లోకేష్ ప్రణాళికలు రూపొందించారు. 12వ తేదీ వరకు నియోజకవర్గంలో మన ఇల్లు - మన లోకేష్ కార్యక్రమాన్ని మంత్రి లోకేష్ స్వయంగా చేపట్టనున్నారు.



## రామానాయుడు స్టూడియోస్‌కు షోకాజ్ నోటీసులు

### • 15.17 ఎకరాలను స్వాధీనం చేసుకోవాలని నిర్ణయం

**అమరావతి,ఏప్రిల్ 03:** విశాఖపట్నం రామానాయుడు స్టూడియోలో నివాస స్థలాల అంశంపై ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నివాస స్థలాలుగా మార్పు చేయాలని తలపెట్టిన 15.17 ఎకరాల భూ కేటాయింపు రద్దు చేయాలని నిర్ణయించింది. నిర్దేశించిన ప్రయోజనం కోసం ఇచ్చిన భూమిని అప్రయోజనం కోసం వినియోగిస్తే రద్దు చేయాలన్న సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం.. రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్.పి. సిసోడియా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు రామానాయుడు స్టూడియోకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని జిల్లా కలెక్టర్‌ను ఆర్పీ సిసోడియా ఆదేశించారు. తగినంత సమయం ఇచ్చి తరువాత చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. విశాఖలోని రామానాయుడు స్టూడియోలో 2023లో నివాస లే ఔట్ కు కేటాయించిన 15.17 ఎకరాలను స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది.. కేవలం ఫిలిం స్టూడియో, అనుబంధ అవసరాలకు మాత్రమే వాడాలని 2010లో సురేష్ ప్రొడక్షన్స్ కు మధురవాడ గ్రామ సర్వే నెంబర్ 336లో మొత్తం 34.44 ఎకరాల భూమిని కేటాయించింది.. అయితే, 2023 మార్చ్ లో 15.17 ఎకరాలలో నివాస లే ఔట్ కు ప్లాన్ అనుమతి పొందింది సురేష్ ప్రొడక్షన్స్.. ఫిలిం స్టూడియో అవసరాలకు మాత్రమే వినియోగించాల్సిన భూమిని ఇతర అవసరాలకు వాడటంపై ప్రభుత్వానికి ఫిర్యాదులు అందాయి.. విచారణ చేసి భూ వినియోగ మార్పు హక్కు రాష్ట్ర ప్రభుత్వానికి మాత్రమే ఉందని రెవెన్యూ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా నివేదిక అందజేశారు..దీంతో, నిబంధనలు ఉల్లంఘించినందుకు ఆ 15.17 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వ నిర్ణయం తీసుకుంది.. మిగిలిన భూమిపైనా కఠినమైన నియంత్రణ ఉంటు-ందని ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది ఏపీ ప్రభుత్వం.. ఈ వ్యవహారంలో సురేష్ ప్రొడక్షన్స్‌కు షోకాజ్ నోటీసు జారీ చేయాలని జిల్లా కలెక్టర్‌కు ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది.. కమిషనర్లు భూస్వామ్య మార్పుకు అంగీకరించకూడదని ఆదేశించింది.. జిల్లా కలెక్టర్ తగిన చర్యలు తీసుకొని ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలని.. రెవెన్యూ శాఖ ప్రత్యేక కార్యదర్శి సిసోడియా స్పష్టం చేశారు.

## కాకాణికి హైకోర్టులో ఎదురుదెబ్బ

(మొదటి పేజీ తరువాయి)

మొదట స్పెషల్ కోర్టు రిజెక్ట్ లేదా రిటర్న్ చేస్తే మాత్రమే హైకోర్టులో పిటిషన్ వేయాలి అంటు-ంది ప్రభుత్వం.. గతంలో పలు కోర్టులు ఇచ్చిన జడ్జిమెంట్ లు ఈ సందర్భంగా ఏజీ ఉదాహరించారు..అయితే, స్పెషల్ కోర్టులకు వెళ్లకుండా నేరుగా హైకోర్టులో పిటిషన్ వేసే వెసులుబాటు- ఉందని కోర్టుకి తెలిపారు కాకాణి.. సెక్షన్ 18 కేసులో నమోదు చేశారని అది ఉంటే సెక్షన్ 14 అప్లికబుల్ కాదని కోర్టుకు తెలిపారు కాకాణి లాయర్.. ఈ కేసు విషయంలో స్పెషల్ కోర్టు పరిధి కంటే హై కోర్టుకి పరిధి, పవర్ ఎక్కువ ఉన్నాయన్న కాకాణి తరఫు లాయర్ వాధించారు.. కొన్ని కేసుల్లో సుప్రీం కోర్టు మధ్యంతర ఉత్తర్వులు కూడా ఇచ్చినట్టు- కోర్టు దృష్టికి తెచ్చారు.. పిటిషన్ విచారణ అర్హత తర్వాత మెరిట్స్ మీద విచారణ చేస్తామన్న కోర్టు.. తెల్లారాయి అక్రమ మైనింగ్ ప్రభుత్వానికి చెందిన 32 ఎకరాల్లో వేరే వ్యక్తులు చేస్తున్నారని, దానికి కాకాణికి సంబంధం లేదన్నారు.. 2016లో లీజు సమయం ముగిసిందని అప్పటి నుంచి ఇది జరుగుతున్నట్టు కోర్టు దృష్టికి తెచ్చిన లాయర్.. అయితే, అప్పటి నుంచి మైనింగ్ అధికారులు చర్యలు తీసుకోలేదా? అని హైకోర్టు ప్రశ్నించింది.. స్థానికంగా నివసిస్తున్న వారిపై కులం పేరుతో తిట్టారనేది కేవలం ఆరోపణ మాత్రమే అని పేర్కొన్నారు.. విచారణ రేపటికి వాయిదా వేసిన ఏపీ హైకోర్టు.. ఈలోపు తొందర పాటు- చర్యలు తీసుకోకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కాకాణి లాయర్ కోరగా నిరాకరించింది.

## తిరుపతి-పళని బస్ సర్వీస్ ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ.. మురుగన్ ఆలయాల సందర్శనలో భాగంగా పళని ఆలయానికి వెళ్లినప్పుడు కొందరు భక్తులు తిరుపతి బస్సు కావాలని విజ్ఞప్తి చేశారు.. భక్తుల విజ్ఞప్తి మేరకు సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లగానే ఆమోదించారు.. తిరుపతి - పళని బస్సు సర్వీస్ ప్రారంభించటం ఆనందకరంగా ఉందన్నారు.. మురుగన్ భక్తుల కోరిక బలీయంగా ఉంది కాబట్టే అనుకున్న అర గంటలోనే శాంక్షన్ వచ్చింది.. ఇది భక్తులకు చాలా సౌకర్యంగా ఉంటుంది.. ఎంతో కాలంగా పళని వాసులు తిరుపతి బస్సు సర్వీస్ కోసం ఎదురు చూశారు.. ఫిబ్రవరిలో నేను వెళ్లిన సమయంలో భక్తుల అవసరాలను అర్థం చేసుకుని బస్సు ఏర్పాటు- చేశాం అన్నారు.. కొత్త సర్వీస్ తో ప్రయాణ సమయం తగ్గుతుంది.. ఈ బస్సుతో సమీప ఆలయాలు కూడా సందర్శించవచ్చు.. ఈ బస్సు వల్ల రెండు ప్రాంతాల భక్తులకు ఉపయోగకరంగా ఉంటు-ంది.. బస్సు సర్వీస్ కు తోడ్పడిన సీఎం చంద్రబాబుకు డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్..ధన్యవాదాలు తెలిపారు

విజేత
శుక్రవారం 04 ఏప్రిల్ 2025
హైదరాబాద్





# ఎమ్మెల్సీ నాగబాబు గారిని సత్కరించిన చిల్లపల్లి శ్రీనివాసరావు...!



**అక్షర విజేత ప్రతినిధి మంగళగిరి:**నూతన ఎమ్మెల్సీగా ఎన్నికై ప్రమాణస్వీకారం చేసిన జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ కొణిదల నాగబాబు గారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్చం అందజేసి హృదయపూర్వక అభినందనలు తెలుపుతూ కూటమి ప్రభుత్వంలో జనసేన పార్టీని మరింత బలోపేతం చేస్తూ రాష్ట్రాన్ని మరింత ముందుకు తీసుకువెళ్తారని ఆశిస్తున్నట్లు తెలిపిన ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మరియు జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇంచార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు గారు

# పేద ప్రజలకు పట్టాలిచ్చే ప్రాంగణాన్ని పరిశీలించిన గుంటూరుజిల్లా ఎస్పీ



**అక్షర విజేత ప్రతినిధి మంగళగిరి:**దాదాపుగా దశాబ్దాల కాలం నాటి పేద ప్రజల కళ నెరవేర్చనున్న మంత్రి స్థానిక శాసనసభ్యులు నారా లోకేష్ తలపెట్టిన బహత్తరమైన కార్యక్రమానికి డాన్ బాస్కో స్కూల్ పక్కన ఉన్న ప్రాంగణం జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ గురువారం పరిశీలించారు. శుక్రవారం ఉదయం పేదలకు పట్టాభిషేకం కార్యక్రమంలో పేద ప్రజలకు పట్టాలు స్వయంగా అందజేయనున్న మంత్రి నారా లోకేష్ ఈ సందర్భంగా రోజుకి దాదాపుగా 2000 మంది కార్యక్రమానికి హాజరవుతున్నారని దానిలో భాగంగా పార్కింగ్, ట్రాఫిక్ కు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా భద్రత ఏర్పాటులను పటిష్టంగా చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట భద్రత ఏర్పాటులను చేస్తున్నట్ల పోలీస్ అధికారులు తెలిపారు. దానిలో భాగంగానే నేడు ఎస్పీ పర్యటన జరిగిందని స్థానిక పోలీస్ అధికారులు తెలియజేశారు. వాహనాలను దారి మళ్లింపు లేకుండా ట్రాఫిక్ ను నియంత్రించడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. పరిశీలించిన వారిలో మంగళగిరి గ్రామీణ సీఐ వై శ్రీనివాసరావు, గ్రామీణ ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్, టిడిపి కిష్ఠాయపాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు ఆవల రవి కిరణ్ ఉన్నారు.

# ముస్తాబవుతున్న బైరాగి మఠం





**అక్షర విజేత, పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** (పెంటపాడు) తాడేపల్లి నియోజకవర్గం పెంటపాడు మండలం కే పెంటపాడు లోని బైరాగి మఠం లో శ్రీరామనవమి కళ్యాణోత్సవాలకు ఘనంగా ఏర్పాటు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయ కార్య నిర్వహణ అధికారి బెజగం వెంకట చంద్రశేఖర్ మీడియాతో మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మార్చి 30 నుంచి ఏప్రిల్ 9వ తేదీ వరకు వసంత నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నా మన్నారు. మఠంలో వేంచేసి ఉన్న గోపాలస్వామి ఆంజనేయ స్వామి ఆలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించి భక్తులకు అసౌకర్యం కలగకుండా చలువ పందిళ్లు ఏర్పాటు చేశామ న్నారు. ప్రతిరోజు స్వామి వారికి ప్రత్యేక పూజలతో పాటు భజన కార్యక్రమాలు కూడా నిర్వహిస్తామన్నారు. ఐదవ తేదీ శనివారం 6 గంటల నుంచి ఆరు గంటల నుంచి విఘ్నేశ్వర పూజ, పుణ్యహావచనం, వాస్తు పూజ, నవగ్రహ మండపరాధన, అంకురార్పణ, బేరి పూజ, అగ్ని ప్రతిష్టాపనలతో హెూమములతో కళ్యాణ ప్రక్రియ ప్రారంభమవుతుందని చెప్పారు. 6 తేదీ ఆదివారం ఉదయం 9 గంటలకు స్వామివారికి ఎదుర్కోలు ఉత్సవం 11 . 52 నిమిషాలకు సీతారాముల కళ్యాణాన్ని నిర్వహిస్తామన్నారు. ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ సీతారాములకు పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు సమర్పిస్తారని చెప్పారు. అనంతరం భక్తులకు అన్న సమారాధన ఉంటుందన్నారు. ఏడవ తేదీ సోమవారం సాయంత్రం నాలుగు గంటలకు రథోత్సవం రాత్రి 9 గంటలకు సాంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు. ఎనిమిదో తేదీ మంగళవారం రాత్రి 7 గంటలకు తెప్పోత్సవం, తొమ్మిదో తేదీ బుధవారం వసంతోత్సవము చక్రస్నానం పుష్ప యాగోత్సవం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని భక్తులందరూ అదే సంఖ్యలో పాల్గొని స్వామివారి అనుగ్రహానికి పాత్రులు కావాలని ఆయన కోరారు.

# సమస్యలు వెలికితీస్తూనే బాధితులకు అండగా నిలవడం అభినందనీయం

**ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట సేవా ప్రస్థానం స్ఫూర్తిదాయకం**
**ఉగాది సేవా పురస్కారం అందుకున్న జర్నలిస్టులకు అభినందనలు**
**కాపు సంఘం ఆధ్వర్యంలో సభ్యులకు సత్కారం**





**అక్షర విజేత చిలకలూరిపేట :** ప్రజల సమస్యలను వెలికి తీస్తూనే, అభాగ్యులను ఆదరించటం, వారికి చేయూత నందించటం అభినందనీయమని కాపు సంఘం నాయకులు అంకిరెడ్డి రమేష్ అన్నారు. ఉగాది సందర్భంగా ఇటీవల ఏపీడబ్ల్యూజేయు అనుబంధ ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట చేసిన సేవలకు జిల్లా కలెక్టర్ పి అనిల్ బాబు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ,నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు చేతుల మీదుగా సేవ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం సంఘ కార్యాలయంలో ఏపీడబ్ల్యూజే యు జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ ,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, అడపా అశోక్ కుమార్, క్లబ్ కార్యదర్శి షేక్ దరియా వలి లను ఘనంగా సన్మానించారు. క్షేత్రస్థాయిలో పర్యటించే జర్నలిస్టులకు ప్రజా సమస్యలపై అవగాహన ఉంటుందని, వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వారిధి లా పనిచేస్తూనే, మరోవైపు జర్నలిస్టులే సేవా కార్యక్రమాల్లో నిమగ్నం అవ్వటం శుభపరిణామం అని కొనియాడారు. నాటి కరోనా విపత్కర పరిస్థితుల నుంచి ప్రజలకు సేవలు అందిస్తూ విజయవాడ వరద బాధితులకు మేమున్నామని ఆపన్న హస్తం అందించిన జర్నలిస్టు మిత్రుల సేవలు స్ఫూర్తిదాయకమని తెలిపారు. యువ జర్నలిస్టులు సేవా దృక్పథం కలిగి ఉండి స్ఫూర్తిదాయకంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వరి కూటి నాగేశ్వరరావు, సురం రవి. బైరా సతీష్, రాష్ట్ర బీసీ సంఘం నేత మాదాసు పృథ్వీ సాయి, చక్రి, తేజ, షేక్ అబ్దుల్ ఖాదర్, బాలాజీ సింగ్, ఎన్ , శ్రీకాంత్ షేక్ సాధిక్. కే, సాంబశివరావు, అంకిరెడ్డి మిత్రమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట ప్రకారమే పేదలకు పట్టాభిషేకం!

**దశాబ్దాల సమస్యను 10నెలల్లో పరిష్కరించా**
**అహర్నిశలు కష్టపడి మంగళగిరి ప్రజల మనసుగెలిచా**
**నా మెజారిటీ కంటే వారి ఓట్లు తక్కువ... వారి మాటలను పట్టించుకోను**
**కామన్ ఫెసిలిటీ సెంటర్, జెమ్స్ అండ్ జ్యుయలరీ పార్కుకు ప్రణాళికలు**
**త్వరలో 100 పడకల ఆసుపత్రికి శంకుస్థాపన**
**ఉండవల్లి విలేకరుల సమావేశంలో మంత్రి నారా లోకేష్**





**అక్షర విజేత ప్రతినిధి మంగళగిరి:**గతంలో మంగళగిరిలో జెసిబి పాలన చూశాం, ఎన్ డిఎ అధికారంలోకి వచ్చాక దశాబ్దాలుగా ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న వారికి ఉచితంగా శాశ్వత పట్టాలు అందించాలని నిర్ణయించాం,ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలోని ఈరోజు ఉండవల్లిలో తొలిపట్టాను అందజేశానని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు .మంగళగిరి నియోజకవర్గం ఉండవల్లిలో గత పదిహేనేళ్లుగా కొండవాలు ప్రాంతంలో నివసిస్తున్న రాజమండ్రి గోవిందు కుటుంబానికి మంత్రి లోకేష్ ఇంటికెళ్లి బట్టలు పెట్టి శాశ్వత పట్టాను అందజేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ మంగళగిరిలో పాదయాత్ర నిర్వహించిన సమయంలో ఇక్కడ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం కీలకమైన హామీ నెరవేర్చా. మంగళగిరి నియోజకవర్గంలో అటవీ, దేవాదాయ, రైల్వే, ఇరిగేషన్ భూముల్లో స్థానిక ప్రజలు దశాబ్దాలుగా ఇళ్లు నిర్మించుకొని జీవనం సాగిస్తున్నారు. వీరిని వేరే ప్రాంతాలకు పంపితే అక్కడకు వెళ్లి ఇల్లు నిర్మించుకోవడం ఎంతో వ్యయప్రయాసలతో కూడిన పని. వారి కష్టాలు చూశాకే అధికారంలోకి వచ్చాక బట్టలు పెట్టి మరీ శాశ్వత పట్టాలు ఇస్తానని చెప్పాను, ఆ హామీని ఈరోజు నెరవేర్చుతున్నందుకు ఆనందంగా ఉంది. తొలివిడతగా 3వేలమంది శాశ్వత పట్టాలు అందజేస్తున్నాం.

**ఘనవిజయంతో నా బాధ్యత పెరిగింది!**

2019 ఎన్నికల్లో మంగళగిరి నుంచి తొలిసారి పోటీచేసి 5,300 ఓట్లతేడాతో ఓడిపోయాను.మొదటి రోజు బాధపడ్డా, రెండో రోజు నుంచి మంగళగిరి ప్రజల మనసు గెలిచేందుకు ప్రయత్నించా. గత అయిదేళ్లుగా సొంత నిధులతో నియోజకవర్గంలో 26 సంక్షేమ కార్యక్రమాలు అమలుచేశా. ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఉచిత తాగునీటి ట్యాంకర్లు, సొంత డబ్బుతో ఉచితంగా గ్రావెల్ రోడ్ల నిర్మాణం, కరోనా సమయంలో ఆక్సిజన్, టెలీ మెడిసిన్ సేవలు, వైద్యసేవల కోసం ఎన్టీఆర్ సంజీవని ఆరోగ్య రథాలు, యువత కోసం మంగళగిరి ప్రీమియర్ లీగ్, ప్రతి గ్రామానికి స్పోర్ట్స్ కిట్స్ ఇచ్చాం.మంగళగిరి ప్లేగ్రౌండ్స్ ఏర్పాటుచేశాం. ఎన్నికల ప్రచారంలో 50వేల మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరా. నన్ను గెలిపిస్తే చంద్రబాబు, పవనన్నతో పోరాడి నిధులు తెస్తానని చెప్పా.మంగళగిరి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో 3వ అతి పెద్ద మెజారిటీ 91వేలతో నన్ను గెలిపించారు.ఈ ఘనవిజయంతో నాలో కసి, బాధ్యత పెరిగింది.

**మంగళగిరిలో 50 అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం**

రాష్ట్రంలోనే ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛ మంగళగిరి కార్యక్రమం నిర్వహిస్తున్నాం. పార్కులు,ప్లేగ్రౌండ్లు, రైతు బజార్లు అభివృద్ధి చేస్తున్నాం. అండర్ గ్రౌండ్ డ్రైనేజి,పైప్‌లైన్ ద్వారా గ్యాస్ వంటి ప్రాజెక్టులు సిద్ధమవుతున్నాయి. నియోజకవర్గ వ్యాప్తంగా శ్మశానవాటికలు అభివృద్ధి చేస్తున్నాం.మంగళగిరిలో మోడరన్ రైతుబజార్ నిర్మాణం, లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఆధునీకరణ, మంగళగిరి ప్రజల కలఅయిన వందపడకల హాస్పటల్‌ను దేశంలోనే ప్రతిష్టాత్మకంగా నిర్మించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. త్వరలో వందపడకల ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తాం. స్థానిక సంస్థల నిధులు, సిఎస్ఆర్ ఫండ్స్‌తో గత పదినెలల్లో మంగళగిరి నియోజకవర్గంలో 50అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం.

**మంగళగిరిని టిడిపి కంచుకోటగా మారుస్తా**

చేనేతలకు అధునాతన సాంకేతికతపై శిక్షణ, డిజైనింగ్ కోసం కేంద్రప్రభుత్వ సహకారంతో కామన్ ఫెసిలిటీ సెంటర్ ను ఏర్పాటుచేయబోతున్నాం. స్వర్ణకారుల కోసం 75ఎకరాల్లో జెమ్స్ అండ్ జ్యుయలరీ పార్కు ఏర్పాటుచేసేందుకు ప్రణాళిక సిద్ధమవుతోంది. దీనివల్ల స్థానిక యువతకు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలు కోసం చిత్తశుద్ధితో బాధ్యతగా పనిచేస్తున్నాంఎపిలోనే మంగళగిరిని నెం.1గా నిలపాలన్నది మా లక్ష్యం. కుప్పం, హిందూపురం మాదిరి మంగళగిరిని తెలుగుదేశం పార్టీ కంచుకోటగా మారుస్తా. ఇందుకోసం గత పదినెలలుగా అహర్నిశలు కష్టపడుతున్నా. ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న పేద ప్రజల రెండున్నర దశాబ్దాల కోరికను ఈరోజు నెరవేర్చా. మంగళగిరిని చూశాక రాష్ట్రవ్యాప్తంగా ప్రజాప్రతినిధులపై వత్తిడి పెరుగుతుంది.

**3విడతల్లో అందరికీ శాశ్వత పట్టాలు**

ఈరోజు ఉండవల్లిలో రాజమండ్రి గోవిందు కుటుంబానికి ఇచ్చిన పట్టా రిజిస్ట్రేషన్ విలువ రూ.9లక్షలు. మార్కెట్ విలువ చాలా ఎక్కువగా ఉంటుంది. గతంలో మాదిరి బుల్డోజర్లతో ఇళ్లు కూల్చడం లేదు. పేదల దశాబ్దాల కల నెరవేరుస్తున్నాం. అటవీ భూముల్లో నివసించే వారికి ఆయాశాఖలతో మాట్లాడి జాగ్రత్తగా సమస్య పరిష్కరించాల్సి ఉంది. ఇందుకు కొంత సమయం పడుతుంది. మంగళగిరి నియోజకవర్గంలో ప్రభుత్వ భూముల్లో నివసించే ప్రజలకు మూడువిడతలుగా శాశ్వత పట్టాలు ఇవ్వాలని నిర్ణయించాం. ప్రస్తుతం 150 గజాల్లోపు ఉంటున్న 3వేలమందికి పట్టాలు ఇస్తున్నాం. 2వవిడతలో ఎండోమెంట్స్, రైల్వే భూముల్లో నివసించేవారికి ఇస్తాం,3వవిడత మిగిలిన వారందరికీ పట్టాల అందజేతకు చర్యలు తీసుకుంటాం.కాల్వగట్లపై నివసించేవారికి ప్రత్యామ్నాయం కోసం ఆమోదయోగ్యమైన పరిష్కారాన్ని అన్వేషిస్తున్నాం. మంగళగిరి-తాడేపల్లి కార్పొరేషన్, సిఆర్ డిఎ పరిధిల్లో ఉన్న గ్రామాల్లో మౌలిక సదుపాయాల కోసం వేర్వేరు మోడల్స్ సిద్ధం చేస్తున్నాం. మంగళగిరిలో నాపై ప్రత్యర్థుల విమర్శలను పట్టించుకోవాల్సిన పనిలేదు. 2024 ఎన్నికల్లో నాకు వచ్చిన మెజారిటీ కంటే వారికి వచ్చిన ఓట్లు తక్కువ. కష్టపడి పనిచేసి మంగళగిరి ప్రజల మనసు గెలిచానని మంత్రి లోకేష్ చెప్పారు.

# రెడ్ బుక్ పేరు వినగానే ఒకరికి గుండెపోటు... మరొకరికి బాత్రూమ్ లో పడి చేయి విరిగింది!

**చట్టాలను ఉల్లంఘించిన వారికే రెడ్ బుక్**
**వారి మాదిరిగా ప్రతిపక్షనేత ఇళ్లకు తాళ్లు కట్టడం లేదు... స్వేచ్ఛగా తిరగనిస్తున్నాం**
**పాస్టర్ ప్రవీణ్ మృతి విషయంలో పారదర్శకంగా దర్యాప్తు**
**సొంత తల్లి, చెల్లికి న్యాయం చేయని వాడు, ప్రజలను కలవని వాడు మాకు చెబుతాడా?**
**ఉండవల్లి విలేకరుల సమావేశంలో రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్**



**అక్షర విజేత ప్రతినిధి మంగళగిరి:**రెడ్ బుక్ పేరు చెప్పగానే వైసిపి నాయకులు బెంబేలెత్తుతున్నారు, ఇప్పటికే ఒకరికి గుండెపోటు వచ్చింది, మరొకరు బాత్రూమ్ లో పడి చేయి విరిగింది. చట్టాలు ఉల్లంఘించిన వారికే రెడ్ బుక్ వర్తిస్తుందని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టంచేశారు. మంగళగిరి నియోజకవర్గం ఉండవల్లిలో నిరుపేద కుటుంబానికి శాశ్వత పట్టా అందించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... గత ప్రభుత్వం రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలచేసింది. మేము అంబేద్కర్ గారి రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నాం. మేము ప్రతిపక్షనేత ఇంటిగేటుకు తాళ్లు కట్టలేదు, తప్పుడు కేసులు బనాయించడం లేదు. డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ కంటే ఎక్కువగా జగన్ కు జడ్ ప్లస్ సెక్యూరిటీ ఇచ్చాం. ఆయన స్వేచ్ఛగా ప్రజల్లోకి వెళ్లే అవకాశం కల్పిస్తున్నాం. వారు తప్పుడు ప్రచారం చేస్తే ఎలా తిప్పికొట్టాలో మాకు తెలుసు.

**తప్పుడు ప్రచారం చేస్తున్నందుకే రెడ్ బుక్ పేరు చెప్పా**

కనిగిరి అసెంబ్లీ నియోజకవర్గంలో 35వేలమంది ప్రజలు దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాలకు పొట్టచేతబట్టుకొని వలసలు వెళ్లారు. యువగళం పాదయాత్ర సమయంలో అక్కడ వలసలను నివారిస్తానని హామీ ఇచ్చా. ఆ మాటమేరకు కనిగిరిలో తొలి రిలయన్స్ సిబిజి ప్లాంటు ఏర్పాటుచేశాం. అక్కడ ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి 50వేల ఎకరాల భూములు ఇచ్చేందుకు తమ రైతులు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. దానిపై రిలయన్స్ డైరక్టర్ స్పందించి 50ప్లాంట్లు అక్కడే ఏర్పాటుచేస్తామని అన్నారు. కరువు ప్రాంతంలో పెద్దఎత్తున యువతకు ఉపాధి కల్పించేందుకు ఇటువంటి ప్రాజెక్టులు తెస్తుంటే వైసిపి వారికి కడుపుమంట దేనికి? బొబ్బలు వస్తాయంటూ దానిపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఆ దుష్ప్రచారానికి ఫుల్ స్టాప్ పెట్టేందుకే అటువంటి వారిని రెడ్ బుక్ లోకి ఎక్కిస్తానని చెప్పా.

**జగన్ కు సొంతవాళ్లను కలిసేందుకే తీరికలేదు**

సొంత చెల్లి, తల్లికి న్యాయం చేయలేని వారు మాకు చెబుతారా? ప్రిజనరీ ఆలోచనలన్నీ జైలువైపే ఉంటాయి. తప్పుచేశారు కనుక ఆయన ధైర్యంగా ప్రజల్లో తిరగలేకపోతున్నాడు. అధికారంలో ఉన్నప్పుడు ఆయన ఎవరినీ కలవలేదు, ప్రతిపక్షంలోకి వెళ్ళిన తరువాత కూడా కనీసం కార్యకర్తలను కలిసే సమయం జగన్ కు లేదు. ప్రజలను కలిసే ఓపిక ఆయనకు ఎక్కడుంది? ప్రజాసమస్యలపై చిత్తశుద్ధి ఉంటే అయిదేళ్లు ఆయన నివసించే ప్రాంతంలో ప్రజల సమస్యలను ఎందుకు పరిష్కరించలేదు? పైగా ఆయన ఇంటిదారి కోసం పేదోళ్ల ఇళ్లను కూల్చారు. పేదలకు అండగా నిలిచే ప్రజాప్రభుత్వం మాది. మాతో అభివృద్ధి, సంక్షేమంలో పోటీపడలేక కులం, మతం, ప్రాంతం పేరుతో విద్వేషాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారు. పాస్టర్ ప్రవీణ్ మరణం విషయంలో తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఈ విషయంలో మా ప్రభుత్వం పారదర్శకంగా దర్యాప్తు చేస్తోంది. తప్పుచేసిన వారు ఎవరైనా వదిలే ప్రసక్తిలేదు.

**విజనరీ - ప్రిజనరీకి ఎంతో తేడా ఉంది!**

విజనరీ లీడర్ కు - ప్రిజనరీకి ఎంతో తేడా ఉంది. ప్రపంచంలో వస్తున్న సాంకేతిక మార్పులకు అనుగుణంగా మనబిడ్డలను సిద్ధం చేసేందుకు చంద్రబాబు ప్రయత్నిస్తున్నారు. 1994లో చంద్రబాబు తొలిసారి సిఎం అయినప్పుడు కొందరు ప్రత్యర్థులు కంప్యూటర్లు అన్నం పెడతాయా అంటూ అవహేళన చేశారు. ఇప్పుడు హైదరాబాద్‌లో ఐటి ఎన్నిలక్షలమంది యువత ఉద్యోగాలు చేస్తున్నారో కళ్లముందు కన్పిస్తోంది. చంద్రబాబు నాయుడు ఎంతో ముందుచూపుతో ఆలోచించి ఐటి టవర్, ఐఎస్ బి, జీనోమ్ వ్యాలీ, అవుటర్ రింగ్ రోడ్డు, శంషాబాద్ ఎయిర్పోర్ట్ వంటివాటిని అభివృద్ధి చేశారు. ఫలితంగా ఈరోజు హైదరాబాద్ అంతర్జాతీయస్థాయి నగరంగా తయారైంది. విభజిత ఆంధ్రప్రదేశ్ ను అదేస్థాయిలో అభివృద్ధి చేసేందుకు చంద్రబాబు అవిశ్రాంతంగా కృషిచేస్తున్నారు. నిరుపేదలను పేదరికం నుంచి శాశ్వతంగా బయటకు తేవాలన్న లక్ష్యంతో పి4 విధానానికి రూపకల్పన చేసి, ఇటీవల ప్రారంభించారు.

**రైతులకు న్యాయం చేసే బాధ్యత మాది**

రాష్ట్రంలో రైతులకు గిట్టుబాటు ధరల విషయంలో మా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది. వరికి సంబంధించి గత ప్రభుత్వ బకాయిలను చెల్లించడమేగాక కొత్త ప్రభుత్వం ఏర్పడిన తరువాత కొన్న ధాన్యానికి ఎప్పటికప్పుడే డబ్బు రైతుల ఖాతాల్లో జమచేస్తున్నాం. తక్కువ ధర పలికే కొన్నిరకాల మిర్చి కనీస మద్దతుధర రూ.11,500 అందజేస్తున్నాం. పసుపు ధరలకు సంబంధించి నేను దృష్టిసారించా. గిట్టుబాటు ధరలపై అచ్చంనాయుడు, నాదెండ్ల మనోహర్ లతో కూడిన కమిటీ ఎప్పటికప్పుడు సమీక్షిస్తోంది. రైతు నష్టపోకుండా చూసుకునే బాధ్యత మా ప్రభుత్వానిది. కొన్నిరకాల పంటల ఎక్కువగా వచ్చినపుడు మార్కెట్ ఇంటర్వెన్షన్ తో ధరలను స్థిరీకరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి లోకేష్ చెప్పారు.

# పేదింటి గోవిందుకు బట్టలు పెట్టి మరీ పట్టా అందించిన లోకేష్!

**ఆనందంతో పొంగిపోయిన రాజమండ్రి గోవిందు కుటుంబం**
**మరో 30ఏళ్లు మీరే ఎమ్మెల్యేగా ఉండాలని లోకేష్ కు ఆశీర్వచనం**
**ఆప్యాయతతో మంత్రి లోకేష్ కు పాయసాన్ని తినిపించిన కుటుంబసభ్యులు**
**91వేల మెజారిటీ ఇవ్వడంతో తనపై బాధ్యత పెరిగిందన్న మంత్రి లోకేష్**





**అక్షర విజేత ప్రతినిధి మంగళగిరి:**ఉండవల్లి రజకుల కాలనీలోని కొండవాలు ప్రాంతంలో రాజమండ్రి గోవిందు కుటుంబం గత పదిహేనేళ్లుగా ఇల్లు నిర్మించుకొని జీవనం సాగిస్తోంది. అది కొండ పోరంబోకు కావడంతో ఇప్పటివరకు ఆ ఇంటిపై వారికి ఎటువంటి అధికారిక హక్కులు లేవు. మంగళగిరి నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర మంత్రి నారా లోకేష్ గురువారం గోవిందు ఇంటికి వెళ్లి బట్టలు పెట్టి మరీ శాశ్వత ఇంటి పట్టాను అందజేశారు.దీంతో గోవిందు కుటుంబం ఆనందంతో పొంగిపోయింది. మరో 30ఏళ్లు మంగళగిరికి మీరే ఎమ్మెల్యేగా ఉండాలయ్యా అని గోవిందు కుటుంబసభ్యులు లోకేష్ కు దీవెనలు అందించింది. ఉదయం 10.30 గంటల ప్రాంతంలో మంత్రి లోకేష్ గోవిందు ఇంటికి చేరుకున్నారు. గోవిందు కుటుంబం లోకేష్ ను సాదరంగా తమ ఇంటిలోకి ఆహ్వానించింది. వారి కుటుంబ యోగక్షేమాలను తెలుసుకున్నారు. తాము దుగ్గిరాల నుంచి ఇక్కడకు వచ్చి 2008లో ఇల్లు నిర్మించుకున్నామని గోవిందు, ఆయన భార్య సీతామహాలక్ష్మి తెలిపారు. ఇల్లు నిర్మించుకున్న తర్వాత పట్టా కోసం గత పదిహేనేళ్లుగా తమ సంఘ పెద్దలతోపాటు తాము ఎన్నోసార్లు ప్రజాప్రతినిధుల చుట్టూ తిరిగినా ఫలితం లేదు. మీరు మాకు చేసిన సాయం జీవితంలో మరువలేమన్నారు. దీనికి మంత్రి లోకేష్ స్పందిస్తూ... నాపై ఎంతో నమ్మకంతో 91వేల మెజారిటీతో నన్ను మీరు గెలిపించారు, ఇంత భారీ మెజారిటీ ఇస్తారని నేను కూడా ఊహించలేదు. మీ కల నెరవేర్చడం మంగళగిరి ఎమ్మెల్యేగా నా బాధ్యత. ఇప్పుడు మంగళగిరి నియోజకవర్గంలో ఉన్నవాళ్లంతా నావాళ్లే. కూలీనాలి చేసి మీరు అప్పులు చేసి ఇళు కట్టుకున్నారు. మీ పట్టాల కోసం నేను కేబినెట్ వరకు పోరాడి సాధించాను. దేవుడు కూడా సహకరించాడు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో ఇదే తరహాలో నివసిస్తున్న పేదలకు మంగళగిరిలో మేం చేసిన మోడల్ ఉపయోగపడుతుంది. మేనెల నుంచి నియోజకవర్గంలో అన్ని ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలపై దృష్టిసారిస్తున్నా.పార్కులు, రోడ్లు, చెరువులు, ఇతర మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేస్తామని చెప్పారు. గోవిందు కుటుంబంతో మాట్లాడిన లోకేష్.. ఉదయం 10.59 గంటల ముహూర్తానికి బట్టలుపెట్టి పట్టాను గోవిందు కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా గోవిందు కుటుంబసభ్యులు ఆప్యాయతతో ఇచ్చిన పాయసాన్ని లోకేష్ స్వీకరించి, వారితో ఫోటోలు దిగారు.



# క్లాప్ ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారం చేయకపోతే...
## ఈనెల 7వ తేదీ నుండి సమ్మె..

**అక్షర విజేత ప్రతినిధి మంగళగిరి:**కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న క్లాప్ ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించకపోతే ఈనెల ఏడో తేదీ నుండి సమ్మెలోకి వెళతామని క్లాప్ ఆటో డ్రైవర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో గురువారం మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్ కే శకుంతలను కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రజల నుండి వచ్చే వ్యర్థాలను సమీకరించి దంపింగ్ యార్డులకు నిత్యం ఆటో డ్రైవర్ల సమస్యలను పట్టించుకోవడంలేదని విన్నవించారు. స్వచ్ఛ మంగళగిరి అనే ప్రాజెక్టులో వారు కూడా కృషి చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికే రెండు నెలల నుండి వేతనాలు చెల్లించకపోవడం లేదని విన్నవించారు. 16 నెలలుగా ఈఎస్ఐ,



పిఎఫ్ వంటి సౌకర్యాలు అమలు చేయడం లేదని, జీవితంలో మాత్రం కట్ చేస్తున్న సౌకర్యాలు అందడం లేదని విన్నవించారు. సకాలంలో జీతాలు వేయకపోవడం లేదని, ఐడి కార్డులు ఇవ్వడం లేదని, ఆప్కాస్ లో చేర్చాలని, ప్రస్తుతం ఇస్తున్న వేతనం 12,500 నుండి 18,500 రూపాయలు వరకు పెంచాలని వినతి పత్రంలో కోరారు. డ్రైవర్లకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, ఆటోలు మరమ్మతులు చేయించాలని విన్నవించారు. ఈ సమస్యలను పరిష్కరించకపోతే ఈ నెల ఏడో తేదీ నుండి పనులు ఆపివేసి సమ్మెలోకి వెళతామని విన్నవించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు ఎస్ ఎస్ చెంగయ్య, వివి జవహర్లాల్, సిఐటియు పట్టణ కార్యదర్శి ఎం బాలాజీ, క్లాప్ ఆటో డ్రైవర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు డి శివ, ఎం రవి, యూనియన్ నాయకులు ఎం.యోహాన్, బి జె శ్రీకాంత్, ఆర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# దేశ ఆర్థిక వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న మోడీ

**కేంద్రంలో బిజెపి ప్రభుత్వం తమకు నచ్చిన పంతాలోనే వెలుతూ పేదల నడ్డి విరుస్తుంది**
**మతోన్మాద,కార్పొరేట్ శక్తులకు దాసోహం అన్నట్లుగా మోడీ పాలన**
**వక్ఫ్ బిల్లు తీసుకురావడం బీజేపీ రాజకీయ క్రీడ, ఇది వారి మత రాజకీయాలకు కొత్తరూపం అని విమర్శించారు**
**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్**

**అక్షర విజేత ప్రతినిధి మంగళగిరి:**నరేంద్ర మోడీ ఆర్థిక విధానాలను ఎండగట్టేందుకే సిపిఐ దేశవ్యాప్త ప్రచార ఆందోళన చేపట్టినట్లు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్ విమర్శించారు. గురువారం మంగళగిరి మండలం చిన్నకాకాని గ్రామంలో మోడీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రచార ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జంగాల మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి వచ్చిన తరువాత ఈ 11 సంవత్సరాల మోడీ పాలనలో భారతదేశ ఆర్థికంగా వెనుకబడిపోయిందని,మతోన్మాద శక్తులతో పాటుగా కార్పొరేట్ శక్తులకు దాసోహం అన్నట్లుగా మోడీ పాలన కొనసాగుతుందని జంగాల ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రంలో బిజెపి సర్కార్ తమకు నచ్చిన పంతాలోనే వెళ్తూ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. భారతదేశం నానాటికి అప్పుల ఊబిలో కూరుకు పోతున్నా మోడీ



తన గుజరాత్ రాష్ట్రంలోని కార్పొరేట్ సంస్థలకు దాసోహం అవుతూ దేశ ఆర్థిక వ్యవస్థను దిగజారుస్తున్నాడని దీనివలన భారతదేశంలో పూర్తిగా అప్పుల ఊబిలోకి కూరుకు పోతుందని ఆయన ఆరోపించారు. వక్ఫ్ బోర్డ్ బిల్లును కేంద్ర ప్రభుత్వం ఏకచత్రాధిపత్యంగా పార్లమెంటులో ప్రవేశపెట్టడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ బిల్లుతో మతోన్మాద శక్తులకు బిజెపి మోడీ సర్కార్ దాసోహం అన్నట్లుగా సుస్పష్టంగా అర్థమైందని రాబోయే రోజుల్లో దేశవ్యాప్తంగా మతోన్మాదాన్ని రెచ్చగొట్టేందుకే ఇలాంటి బిల్లులు తీసుకువచ్చారని జంగాల ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే సందర్భంలో మణిపూర్ ఘటనలను మరవక ముందలే ఇలాంటి బిల్లులు పెట్టడం పార్లమెంట్ సాక్షిగా ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయటమేనని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రానికి దాసోహం కాబట్టే విద్యుత్ చార్జీలు పెరుగుతున్నాయని ఆరోపించారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య మాట్లాడుతూ మతోన్మాద శక్తులకు బిజెపి దాసోహం అవుతుందని ప్రజలు అన్ని గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో కచ్చితంగా బిజెపి సర్కార్కు ఎదురుదెబ్బ తప్పదని తీవ్రస్థాయిలో విమర్శించారు. నాడు ప్రతిపక్షంలో ఉన్నంగా స్మార్ట్ మీటర్లు పెడితే వాటిని పగలగొడతాను అన్న నేటి రాష్ట్ర సర్కార్ ఎక్కడికి పోయిందని ఆయన ప్రశ్నించారు. విద్యుత్ బిల్లులు పెరుగుదలకు రాష్ట్ర ప్రభుత్వాలు దాసోహం కాబట్టే కేంద్రం చేతిలో కీలుబొమ్మలుగా మారారని నాడు జగన్, నేడు చంద్రబాబు,పవన్ బాబులు, కారణం కాదా అని తిరుపతయ్య ప్రశ్నించారు.విద్యుత్ చార్జీల పెరుగుదల ముమ్మాటికి రాష్ట్ర సర్కార్ వైఫల్యమేనని కేంద్రానికి దాసోహం కాబట్టే వారి జాగిరి లాగా రాష్ట్రాలను పరిపాలిస్తున్నారని కేంద్రం పెత్తనాన్ని రాష్ట్రాలు కూడా అవలంబిస్తున్నాయని తిరపతయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చి రైతులను నట్టేట ముంచిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. నాడు రైతులు ఉద్యమం చేస్తుంటే రైతులు దగ్గరకు వచ్చి మరి క్షమాపణలు చెప్పిన నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తరువాత రైతులను మరొక్కసారి మోసం చేశారని ఆయన ఆగ్రహ వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య, మండల పట్టణ కార్యదర్శులు జాలాది జాన్ బాబు, అన్నవరపు ప్రభాకర్, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి నాగేశ్వరరావు, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని సత్యనారాయణ, పంతగాని మరియదాసు, ఎస్ కే మదీనా, పొదిలి మరియదాసు, కుక్కమల్ల నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ పెట్రోల్ లీడర్స్ ట్రైనింగ్ క్యాంపు...

**అక్షర విజేత కోటనందూరు:**కాకినాడ జిల్లా, తుని నియోజకవర్గం తుని మండలం తుని లోవకొత్తూరు లోగల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులంలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ పెట్రోల్ లీడర్స్ శిక్షణా కార్యక్రమాలు జరుగుచున్నవి. ఐదు రోజులపాటు జరిగే ఈ శిక్షణా కార్యక్రమం,కోర్స్ డైరెక్టర్ మరియు ప్రిన్సిపాల్ కనిగిరి విశ్వేశ్వరరావు ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమానికి తుని రూరల్ ఎస్సై కృష్ణమాచార్యులు అతిధిగా హాజరయ్యారు. పిఎం శ్రీ స్కీమ్ లో భాగంగా కాకినాడ జిల్లాలో 20 ఉన్నత పాఠశాల నుండి బాలురు 80 మంది, బాలికల నుండి 80 మంది ఎంపిక చేసి వీరికి శిక్షణ ఇస్తారు. శిక్షణ పొందిన స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు ఆయా పాఠశాలలో మిగిలిన విద్యార్థులకు శిక్షణ ఇస్తారు. ఈ సందర్భంగా కోర్స్ డైరెక్టర్ మరియు ప్రిన్సిపాల్ కనిగిరి విశ్వేశ్వరరావు, కన్వీనర్ జిల్లా సెక్రెటరీ ఎం వి వి సత్యనారాయణ లు మాట్లాడుతూ స్కౌట్స్ గైడ్స్ శిక్షణ పొందే విద్యార్థులకు దేశభక్తి , దైవభక్తి, ప్రాథమిక చికిత్స, విపత్తుల సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సమాజంలో పేదల పట్ల, వికలాంగులు పట్ల, రోగులు



పట్ల, సేవాభావం కలిగే విధంగా మరియు స్కౌట్ జెండా కట్టే విధానం, స్కౌట్ డ్రిల్,మార్చ్ ఫాస్ట్ లలో ప్రత్యేక శిక్షణ ఇస్తారు. వీరికి ప్రథమ సోపాన్, ద్వితీయ సోపాన్, తృతీయ సోపాన్, రాజ పురస్కార్ వీటికి సంబంధించి సిలబస్ బోధించి పరీక్షలకు సన్నద్ధం చేస్తారు. పరీక్షల్లో ఉత్తీర్ణులైన వారికి ధ్రువపత్రాలు ఇస్తారని తెలియజేశారు.రాజ పురస్కారం పాస్ అయిన



విద్యార్థులకు గవర్నర్ చేతుల మీదుగా ధ్రువపత్రాలు ప్రధాన చేస్తారని,విద్యా ఉద్యోగాలలో మూడు శాతం రిజర్వేషన్ కల్పిస్తారని తెలియజేశారు.ఈ శిక్షణా కార్యక్రమంలో విశాఖ పట్నం జిల్లా నుండి హెచ్డబ్ల్యూబి, ఏ ఎల్ టి, ఎల్ టి, అర్హత కలిగిన 20 మంది రిసోర్స్ పర్సన్ లను తీసుకొచ్చి శిక్షణ ఇస్తున్నట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ట్రెజరర్ బి ఎస్ ఎస్ ఏ జగదీష్, లీడర్ ఆఫ్ ది కోర్స్ హరీష్ కుమార్, చిత్తరంజన్ దేశాయ్, పద్మావతి, బి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వంతెన నిర్మాణానికి శ్రీకారం

**అక్షర విజేత అమలాపురం:** నూతనంగా ఏర్పడిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్రం అమలాపురం పట్టణం ఇటీవల కాలంలో ట్రాఫిక్ రద్దీ పెరిగిన కారణంగా నూతన వంతెనల నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ తెలిపారు. గురువారం స్థానిక ఈదరపల్లి వంతెన వద్ద రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఆక్రమణలను స్థానిక శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు జిల్లా కలెక్టర్ పరిశీలించారు.వంతెన స్థితిగతులు రాకపోకల అంశాలపై శాసనసభ్యులు జిల్లా కలెక్టర్ వారికి వివరించారు.వంతెనకు ఇరువైపులా ఉన్న ఆక్రమణలను వారు నిశితంగా పరిశీలించి వంతెన నిర్మాణానికి ఏ విధమైన అడ్డంకులను లేకుండా పూర్తిగా ఆక్ర మణలను తొలగించాలని ఆదేశించారు.వంతెన వద్ద రోడ్ల ఇరువైపులా ఉన్న ఆక్రమణల



వివరాలను ఆర్డిఓ తాసిల్దారు సర్వేయర్లు జిల్లా కలెక్టర్ వారికి రికార్డుల ఆధారంగా వివరించారు.ఆక్రమణలను పూర్తిగా తొలగించి వచ్చే నెలలో నూతన వంతెన నిర్మా ణాన్ని రూ. 2 కోట్ల అంచనా వ్యయంతో ప్రారంభించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.పూర్తిగా ఆక్రమణలను తొలగించి నిర్మాణానికి ఎటువంటి అడ్డంకులు లేకుండా చర్యలు చేపట్టాలని రెవెన్యూ స్థానిక పురపాలక, రహదారులు భవనాల శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.అనంతరం వారు నడిపూడి లాకు వద్ద ట్రాఫిక్ మళ్లింపు కొరకు స్థానిక శాసనసభ్యులు ఆనందరావు వారు ప్రతి పాదించిన నూతన ప్రతిపాదిత వంతెన నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ బి. కృష్ణారావు, స్థానిక రెవెన్యూ డివిజనల్ అధికారిని కే. మాధవి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి వి బాబ్జి రాజు, మున్సిపల్ కమిషనర్ కే. వి వి ఆర్ రాజు స్థానిక తాసిల్దార్ అశోక్ కుమార్ రహదారులు భవనాల శాఖ డివిజనల్ ఇంజనీర్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

# రీ సర్వే పనులు సమగ్రంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి**

**అక్షర విజేత, దేవరపల్లి :**భూముల సమగ్ర కొలతల నిర్ధారణ కోసం క్షేత్ర స్థాయిలో వాస్తవ పరిస్థితిని తెలుసుకొని, ఎటువంటి సమస్య లేకుండా పరిష్కారం దిశగా 2వ దశ రీ సర్వే నిర్వహించడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. గురువారం సాయంత్రం దేవరపల్లి మండలం కురుకురు గ్రామంలో సచివాలయంలో రెండవ దశ రీ సర్వే రికార్డుల్ని పరిశీలించి అనంతరం క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి, భూ యజమానులతో, ఇతర అధికారులతో సర్వే అంశాలపై చర్చించడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, క్షేత్ర స్థాయిలో భూముల సర్వే సంబంధించి పలు ఫిర్యాదులు వస్తున్న దృష్ట్యా రెండవ దశ రీ సర్వే చెయ్యడం జరుగుతోందని అన్నారు. గతంలో చేపట్టిన రీ సర్వే పై కొలతల్లో వత్యాసాలు, ఇతర అభ్యంతరాలు నేపధ్యంలో సి సి ఎల్ ఏ కమీషనర్ ఆదేశాలను అనుసరించి క్షేత్ర స్థాయిలో రెండవ దశ రీ సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదే సమయంలో రికార్డులను కూడా పరిశీలించి



తగిన చర్యలు తీసుకోవాలని క్షేత్ర స్థాయి అధికారులకు, సిబ్బందికి ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. భూ యజమానులు, రైతులు వ్యక్తం చేసిన అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకొని సమగ్ర కార్యాచరణ ప్రణాళికతో కూడి భూముల రీ సర్వే చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు.క్షేత్ర స్థాయిలో రీ సర్వే ప్రక్రియ అత్యంత పారదర్శకంగా నిర్వహించే ప్రక్రియ మేరకు రెండో దశ ప్రారంభం చెయ్యడం జరిగిందని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్



చిన్న రాముడు తెలిపారు. క్షేత్ర స్థాయిలో తనిఖీలు, రీ సర్వే చేసే సమయంలో తగిన వివరాలు, రికార్డులు అందచేసి అధికారులకి, క్షేత్రస్థాయిలో సిబ్బందికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, ఆర్డీవో రాణి సుస్మిత, తాసిల్దార్ శ్రీనివాసరావు, ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే, మండల, గ్రామ, సర్వే బృందం, సచివాలయ సిబ్బంది, భూముల యజమానులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## లైవ్లీ హుడ్ సెంటర్ ను ఏర్పాటు చేయడానికి బిల్డింగ్ ను పరిశీలన.....

**డిఆర్డిఏ పిడి.**

**అక్షర విజేత కోటనందూరు:**కాకినాడ జిల్లా, తుని నియోజకవర్గం కోటనందూరు మండలం కోటనందూరు మండలంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసరావు పర్యటించారు. మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో మండల మహిళా సమాఖ్య



సభ్యులతో మాట్లాడారు. టి జే నగరం గ్రామంలో లైవ్లీ హుడ్ సెంటర్ అనగా రైతులకు కావాల్సిన పని ముట్లు, విత్తనాలు ఎరువులు మొదలగు రైతుకు ఉపయోగపడే ఉపకరణాలు లభించే విధముగా స్టోర్ ను ఏర్పాటు చేయడానికి బిల్డింగ్ ని పరిశీలించారు. అనంతరం మహిళా సమాఖ్య సభ్యురాలు నడుపుతున్న జీడిపప్పు ప్రాసెసింగ్ సెంటర్ ని పరిశీలించారు. ఈకార్యక్రమంలో పీఎంఐబి జిలాని, డీపీఎం ఎల్ హెచ్ కేశవరావు, ఎఫ్ పి ఓ సిసి సురేష్, ఏపిఎం సూర్యకుమారి, సీసీలు, అకౌంటెంట్, ఐఎఫ్ సి సిఆర్పిఎస్, ఎఫ్ పి ఓ బాడ్, ఎం.ఎస్ ఓబి, మండల మహిళా సమాఖ్య కార్యవర్గం పాల్గొన్నారు.ం

## ఉచిత నేత్ర వైద్య శిబిరం



**అక్షర విజేత, పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో :**మండలంలోని నీలాద్రిపురం కోదండ రామాలయం లో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో గురువారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. నిడదవోలు చెందిన శ్రీమతి రాజేశ్వరి రామకృష్ణ లైన్స్ నేత వైద్యశాల వైద్యులు పరిశ్రమ నిర్వహించారు. 116 మందికి పరీక్షలు నిర్వహించగా పదిమందికి శస్త్ర చికిత్సలు అవసరమని నిర్ధారించారు. మిగిలిన వారికి ఉచితంగా కళ్ళజోళ్ళు అందజేశారు. ఈ కార్యక్రమానికి అరిసెట్టి శిరీష ఆర్థిక సహాయం అందచేశారు. పైడికొండల సింధు, పచ్చ వెంకటేశ్వరరావు, ఎర్ర ఆంజనేయస్వామి, చేకూరి బంగారు రాజు, సతీష్, మిరియాల కిషోర్, హరికుమార్, బాలకృష్ణ, చిప్పాడు గురుమూర్తి, ముళ్ళపూడి రత్నాజీ, నల్లూరి శ్రీనివాస్, పచ్చ రామకృష్ణ, సమయమంతుల కాశి, శివరాణి పాల్గొన్నారు.

## అభివృద్ధి చేసి చూపిస్తాం

**అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** తాడేపల్లిగూడెం నియోజకవర్గం అభివృద్ధి చేసి చూఎ ి స్తామని శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ చెప్పారు. పలు గ్రామాలలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ఆయన గురువారం ప్రారంభించారు. నవాబుపాలెం, జగన్నాధపురం



మాధవరం, అప్పారావుపేట, మెట్ట ఉప్పరగూడెం, ఉప్పరగూడెం గ్రామాలలో నిర్మించిన సిసి రోడ్లు ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజవర్గంలో రోడ్ల నిర్మాణం తో పాటు చెరువులను అభివృద్ధి పరుస్తామని, క్రికెట్ స్టేడియం ఏర్పాటు చేసి గతంలో నిలిచి పోయిన భవనాల పునర్నిర్మాణ పనులను ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేసి అభివృద్ధి అంటే ఏమిటో ప్రజలకు చూపిస్తామన్నారు.నియోజకవర్గంలో ఏదో జరిగిపోతుందంటూ ఆ వాస్తవాలు చెబుతూ రోజుకో ప్రెస్ మీట్ నిర్వహిస్తూ ప్రతిపక్ష నేత బొంకడమే పనిగా పెట్టుకున్నారన్నారు. తాను ఏం చేస్తున్నాను, అభివృద్ధి విషయంలో ఎలా ఉంటున్నాను, అవినీతి చేస్తున్నానో లేదో అందరికీ తెలుసు అన్నారు. నియోజకవర్గంలో 24 మర్డర్లు ఎక్కడ జరిగాయో నిరూపించాలని కొట్టు సత్యనారాయణకు ఆయన సవాల్ విసిరారు. బిజెపి నియోజకవర్గ కన్వీనర్ ఈతకోట తాతాజీ మాట్లాడుతూ నియోజకవర్గంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో భారీ స్థాయిలో అభివృద్ధి పనులు చేపడుతున్నారని, ఎక్కడ ఏ పని జరగాలన్న ప్రజల సహకారం కోరుతూ ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ముందుకు సాగుతున్న తీరు అభినందనీయమని పేర్కొన్నారు. ఈ విధంగా పనిచేస్తే నిధులు కూడా వాటి అంతటవే వస్తాయని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు అడపా ప్రసాద్, సర్పంచులు ముప్పిడి సూర్యకుమారి, ఉండ్రాజ వరపు చంద్రిక, మద్దుకూరి గంగాభవాని, ఆరుగొలను శ్రీనివాస్, దండే కనక బాబు, టిడిపి నాయకులు వాడపల్లి వెంకట సుబ్బరాజు, నీటి సంఘం అధ్యక్షుడు గంధం ఏడుకొండలు, అడ్డగర్ల ప్రసాద్, పాల్గొన్నారు.

## దాతల సహకారం అభినందనీయం



**అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** తాడేపల్లిగూడెం గ్రామ దేవత బలుసులమ్మ తల్లి అమ్మవారి ఆలయంలో నిర్వహించే అన్నదానానికి సహకరిస్తున్న దాతలను ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అభినందించారు. అన్నదానానికి 1000 కేజీల బియ్యాన్ని అందజేసిన జనసేన నాయకులను, జనసైనికులను ఆయన కొనియాడారు. జనసేన నాయకులు ఎమ్మెల్యే చేతి మీదగా బియ్యాన్ని ఆలయ కమిటీ నిర్వాహకులు శ్రీరంగం రామాంజనేయులకు అందజేశారు. ఈ సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి శుక్రవారం అమ్మవారి ఆలయం వద్ద నిర్వహిస్తున్న అన్నదానానికి భక్తులు భారీగా హాజరవుతున్నారన్నారు. దీనికి దాతల సహకారం కూడా బాగుందని కితాబిచ్చారు. జనసేన నాయకులు, సైనికులు, వీర మహిళలు, వీరి స్నేహితులు రాజకీయాల్లోనే కాకుండా ఆధ్యాత్మికంగా కూడా ముందుంటారన్నారు. కార్యక్ర మంలో బిజెపి కన్వీనర్ ఈతకోట తాతాజీ, ఆలయ నిర్వాహకులు శ్రీరంగం అంజి,నీలం సురేష్, జనసేన నాయకులు వర్తనపల్లి కాశి,అడపా ప్రసాద్,పుల్లా బాబి,పై బోయిన వెంకటరామయ్య, కేశవభట్లవిజయ్,చాపలరమేష్,కాజులూరిమల్లేష్,అత్తిలి బాబి,వాకానాని,నల్లగంచు రాంబాబు ,కూచిపూడి రత్నాజీ,దాగరపు శీను, ఎర్రంశెట్టి శ్రీను,తాడి సతీష్, ఏపూరి సాయి,టమాటపు రాము, పిల్ల నాగ శ్రీనివాస్,కోట శ్రీరామ్, షేక్ నబి, కాళ్ల గోపికృష్ణ,అడబాల మురళి, అడ్డగర్ల సూరి,మద్దాలమణికుమార్,ఎస్విఎన్సత్తిబాబు,బైనపాలెపు ముఖేష్,యజ్జడ అనిల్ పాల్గొన్నారు.

## అమలాపురం ఎక్సైజ్ సూపరిండెంట్ కార్యాలయం ముట్టడించిన మహిళలు.

**మద్దతు తెలిపిన బిఎస్పీ పార్టీ**

**అక్షర విజేత పి గన్నవరం:** అమలాపురం ఎక్సైజ్ సూపర్డెంట్ కార్యాలయం ముట్టడించిన గన్నవరం మండలం మాచవరం గ్రామస్తులు. గ్రామంలో కొత్తగా ఏర్పాటు చేసిన సత్య వైన్స్ ను తొలగించాలని డిమాండ్ చేశారు. వారికి మద్దతుగా బహుజన్ సమాజ్ పార్టీ(బి ఎస్ పి) అమలాపురం నియోజకవర్గం ఇంచార్జ్ పొలమూరిమోహన్ బాబుపూర్తి మద్దతు తెలిపారు. అనంతరం సూపర్డెంట్ కు వినతి పత్రం సమర్పించారు



## అ...గ్రామాలకు రోడ్డు సౌకర్యం!!



**అక్షర, విజేత,అనంతగిరి:**అల్లూరి జిల్లా, అనంతగిరి మండలం పరిధిలో గల జీనబాడు పంచాయతీ కి చెందిన కొండ శిఖర గ్రామలైన బొడ్డగుమ్మి నుండి సరియా–మాకనపల్లి మీదుగా దయార్తి తదితర గ్రామాలను కలుపుతూ ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ద్వారా రోడ్డు మంజూరు అయ్యిందని జీనబాడు పంచాయతీ సెక్రటరీ జి. సంతోషి నళిని తెలిపారు.అందులో భాగంగా పంచాయతీ సచివాలయ ఇంజనీర్ అసిస్టెంట్ స్థానికులు సహకారంతో కొలతలు తీయడం జరిగిందని వాటి వివరాల నివేదికను సంబందించిన శాఖ వాళ్ళకు అందజేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ జి. సంతోషి నళిని, సచివాలయ ఇంజనీర్ అసిస్టెంట్, సాయి కృష్ణ, మాజీ ఎంపీటీసీ ఎస్. గంగునాయుడు,ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



# త్రాగు నీటీ ఎద్దడికి ప్రణాళిక

**సమస్యత్మక గ్రామలో చర్యలు పంచాయితీ కార్యదర్శి సంతోషి నళిని..**



**అక్షర విజేత అనంతగిరి:**అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం జీనబాడు పంచాయి తీ పరిధిలో గ్రామాలకు వేసవి దృష్టిలో ఉంచుకోని ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు పంచాయి తీ కార్యదర్శి జి సంతోషి నళిని తెలిపారు.అందులో భాగంగా పంచాయతీ పరిధిలో గల అన్ని గ్రామాలలో త్రాగునీటి సమస్య పరిష్కరించుటకు ఆర్ డబ్ల్యే ఎస్, ఎఇ గౌతమ్ తో మాట్లాడి తగు చర్యలపై ప్రణాళిక చేయడం జరిగిందన్నారు.అందులో భాగంగా గురువారం నాడు ఆర్ డబ్ల్యూ ఎస్,ఏఈ గౌతమ్ తో కలసి మాకనపల్లి గ్రామం లో నెలకొన్న త్రాగునిటీ సమస్య ను చూపించి వివరాలు అందజేశామన్నారు.ఈ కార్యక్రమంలో ఇంజనీర్ అసిస్టెంట్ సాయి కృష్ణ,మాజీ ఎంపీటీసీ ఎస్ గంగునాయుడు,గ్రామస్తులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# తాటాకు ఇల్లు అగ్నికి దగ్ధం

**3లక్షల ఆస్థి నష్టం**



**అక్షర విజేత,కొయ్యూరు :** అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలం కొయ్యూరు గ్రామ నివాసి వంజరి వెంకటరమణ ఇల్లు గురు వారం రోజు అగ్నికి ఆహుతికి తాటాకు ఇల్లు పూర్తిగా కాలి బూడిద అయింది. బీరువాలో ఉన్న నగదు బంగారం, ఎండి, కాలి బూడిద అయింది. 15 క్వింటాల ధాన్యం ఇంటిలో ఉన్న సామాగ్రి మొత్తం కాలిపోయింది సుమారు మూడు లక్షల ఆస్తి నష్టం జరిగిందని కుటుంబ సభ్యులు స్థానిక సర్పంచ్ బాలరాజుకు, వీఆర్వో తెలియపరిచా రు.సర్పంచ్,వీఆర్వో వచ్చి, కాలిపోయిన ఇంటిని పరిశీలించటం జరిగింది.వీఆర్వో మాట్లాడుతూ, నేను పై అధికారులకు తెలియపరుస్తానాని తెలిపారు. వంజరి వెంకటరమణ భార్య శంకరమ్మ, నలుగురు కుమారులు కోడళ్ళు కట్టుబట్టలతో ప్రాణాల అరచేతిలో పట్టుకుని బయటపడ్డారు. బిక్కుబి క్కుమంటూ ఎవరైనా దాతలు వచ్చి వారు వంతు ఆర్థిక సహాయం అందించగ లరని,ఎదురుచూస్తూన్నాం. ప్రభుత్వంమే మా కుటుంబానికి ఆదుకోని మాకు ఆర్థిక సహాయం అందించగలరని ప్రభుత్వ అధికారులను కోరారు

# భూమిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనమందరిపై ఉంది .. ఎమ్మెల్యే అంజిబాబు



**అక్షరవిజేత,భీమవరం :** భూమిని కాపాడు కోవాల్సిన బాధ్యత మనమందరిపై ఉందని, వృక్షో రక్షతి రక్షిత: అని, చెట్లను మనం కాపాడితే చెట్లే మనల్ని కాపాడుతాయని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం సంస్కార్ స్కూల్ విద్యార్థులు సేవ్ ట్రీస్ సేవ్ ఎర్త్ అనే నినాదంతో గురువారం ర్యాలీ నిర్వహించి ఎమ్మెల్యే అంజిబాబుకు మొక్కలను అందించారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ సమస్త ప్రకృతికి ప్రణామం పర్యావరణాన్ని సంరక్షించడం మన కర్తవ్యమని, పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులు అవగాహన కల్పించడం అభినందనీయమని అన్నారు. ప్రకృతిని కాపాడటం అనేది ప్రతిఒక్కరు బాధ్యతగా భావించి ఒక మొక్కనైనా పెంచాలని అన్నారు. అనంతరం విద్యార్థులు “మానవ మనుగడకు మొక్కలు ఎంతో ఉపయోగకరం అనే విషయాన్నీ నాటక రూపంలో ప్రదర్శించారు. విద్యార్థులు ప్రదర్శించిన నాటకం చూపరులను ఎంతో ఆకట్టుకుంది. బ్యాంక్ కాలనీలోని ఇంటింటికి వెళ్లి విద్యార్థులు మొక్కలను అందించారు. కార్యక్రమంలో సంస్కార్ స్కూల్ కరస్పాండెంట్ నందమూరి రాజేష్, డైరెక్టర్ నందమూరి నాగ ప్రశాంతి, ప్రిన్సిపాల్ అడపా సత్యవతి, ఉపాధ్యాయులు ఆర్ హేమలత, బి ప్రేమ్ కుమార్, వి కుమారి తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన దేశ నెట్వర్క్ అధినేత మండల టిడిపి నాయకులు గురురాజు దేశాయ్



**అక్షర విజేత ఎమ్మిగనూరు (నందవరం):** నందవరం మండలం పులచింత గ్రామము టిడిపి పార్టి నాయకులు షరీఫ్. అన్న కూతురి వివాహనికి హాజరయిన దేశాయ్ నెట్వర్క్ అదినేత మరియు మండల టిడిపి నాయకులు శ్రీ గురురాజ్ దేశాయ్ ఈ వివాహనికి దేశాయ్ యూత్ అద్యక్షులు సాదిక్, డానియల్, సలీం,అబ్దుల్ మరియు శ్రీను దేశాయ్ యూత్ సభ్యులు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# సాధారణ కాన్పు వల్ల తల్లీబిడ్డకు క్షేమం

**- డాక్టర్ సాయి స్వాతి**



**అక్షర విజేత ముమ్మిడివరం :**సాధారణ కాన్పు వల్ల తల్లీబిడ్డకు క్షేమమని ముమ్మిడివరం ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ బి.సాయి శృతి అన్నారు.గురవారం గర్భిణు లకు అవగాహన కల్పించారు సాధారణ ప్రసవానికి కౌన్సిలింగ్ తీసుకోవడం మంచి దని తెలియజేశారు. దీంతో మరణాల రేటు తగ్గుతాయన్నారు బిడ్డకు ముర్రిపాలు ఇవ్వడం వలన రోగ తి నిరోధక శక్తి పెరుగుతుం దన్నారు.ఈ కార్యక్రమం లో వైద్యులు, గర్భణీ స్త్రీలు, ఆసుపత్రికి విచ్చేసిన ప్రజలు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# చెరువుల తవ్వకం ఆపండి

**మిలట్రీ పేట గ్రామస్తుల ఆందోళన**



**అక్షర విజేత కాట్రేనికోన :** తమ నివాస ప్రాంతాల సమీపంలో చెరువుల తవ్వకాల ను విరమించుకోవాలని కాట్రేనికోన మండలం కంది గొప్ప మిలట్రీ పేట గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఈ ప్రాంతంలో తవ్విన చెరువుల వల్ల ప్రతిరోజూ తాము ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు పది ఎకరాల్లో చెరువులు తవ్వడానికి సిద్ధపడుతుండగా వీరు అడ్డుకున్నారు. బుధవారం కాట్రేనికోన తహసిల్దార్‌కు ఫిర్యాదు చేశారు. అధికారులు న్యాయం చేయకపోతే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని బాధితులు పేర్కొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో ప్రజలకు సౌకర్యవంతమైన రహదారులు...

**రూ 63 లక్షలతో సిసి రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు...**





**అక్షరవిజేత,భీమవరం :** కూటమి ప్రభుత్వంలో ప్రజలకు సౌకర్యవంతమైన రహదారు లు కల్పిస్తున్నామని,ప్రజలు తమ పై ఉంచుకున్న నమ్మ కాన్ని ఒమ్ముచేయకుండా గ్రామాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే పులపర్తి రామాంజ నేయులు (అంజిబాబు) అన్నారు. వీరవాసరం మండ లంలో పలు గ్రామాల్లో రూ 63 లక్షలతో సిసి రోడ్లను గురు వారం ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించారు. వీరవాసరం మండలం దూసనపూడి గ్రామంలో రూ 14 లక్షలతో 173 మీటర్ల సిసి రోడ్డు, రూ 8 లక్షలతో 107 మీటర్ల సిసి రోడ్డు, రూ 5 లక్షలతో 58 మీటర్ల సిసి రోడ్డు, రూ 6 లక్షలతో 53 మీటర్ల సిసి రోడ్డు, మత్స్యపురి పాలెం గ్రామంలో రూ 20 లక్షలతో 730 మీటర్ల సిసి రోడ్డు, రూ 10 లక్షలతో మత్స్యపురి పాలెం నుంచి తుందుర్రు సిసి రోడ్డును ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించి మాట్లాడారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు శరవేగంగా పూర్తి చేస్తున్నామని, గత ఐదేళ్లలో రాష్ట్రంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన గ్రామాలను నేడు ఎంతో అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. అభివృద్దే ధ్యేయంగా ప్రభుత్వం అన్ని గ్రామాల్లోను పట్టణంలోను సిసి రోడ్లను వేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసిలు, ఎంపిపిలు, సర్పంచ్ లు, గ్రామ పెద్దలు, గ్రామస్థులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వీర మహిళలు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ ను తరిమికొట్టడంలో మహిళ ఉద్యమం రావాలి...



**అక్షరవిజేత,భీమవరం :** మహిళ లు ఉద్యమిస్తే ఏ పనైనా సుల భంగా సఫలీకృత మవుతుం దని, ప్లాస్టిక్‌ను తరిమి కొట్టడంలో మహిళ ఉద్యమం రావాలని టిడిపి పట్టణ అధ్యక్షుడు ఇందుకూరి సుబ్రహ్మణ్య రాజు అన్నారు. భీమవరం పురపాలక సంఘం శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో 4,5 వార్డులో మహిళ సంఘాలతో ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన సదస్సు ర్యాలీ నిర్వహించారు. మహిళ సంఘాల ప్రతినిధులు గంధం రాధ, గౌరీ మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత సమాజమే ధ్యేయంగా గుడ్డ సంచులనే వినియోగించాలని అన్నారు. కన్వీనర్ చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ నాగరాణి ఆదేశాల మేరకు పట్టణాలలో గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నామని, ఉచితంగా గుడ్డ సంచులను పంపిణీ చేస్తున్నా మని అన్నారు. అనంతరం 80 మందికి ఉచితంగా గుడ్డ సంచులను పంపిణీ చేశారు. కార్యక్ర మంలో మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్ వెంకటేశ్వరరావు, మహిళలు పాల్గొన్నారు.

# నోట్ల జారీలో ఆర్ బి ఐ గుత్తాధిపత్యం .. చీఫ్ మేనేజర్ నిర్మల...



**అక్షరవిజేత,భీమవరం :** తొంభై సంవత్సరాల క్రితం భారతదేశ ద్రవ్య ఆర్థిక స్థిర త్వానికి సంరక్షకు డిగా పని చేయడానికి ఆర్ బిఐ స్థాపించ బడిందని,ఈ తొమ్మిది దశా బ్దాలుగా మారుతున్న ఆర్థిక దృశ్యాని కి అనుగుణంగా అభివృద్ధి చెందిందని భీమ వరం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ ఎం నిర్మల జ్యోతి అన్నారు. భీమవరం యూనియన్ బ్యాంక్ లో రిజర్వ్ బ్యాంక్ వ్యవస్థాపక దినోత్సవ ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. నిర్మల జ్యోతి మాట్లాడు తూ ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచడానికి అవసరమైన ప్రతిదాన్ని ఆర్ బిఐ చేస్తుందని అన్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చట్టం ప్రకారం 1934లో స్థాపించబడిందని, ప్రారంభంలో ప్రైవేట్ యాజమాన్యంలో ఉన్నప్పటికీ 1949లో జాతీయం చేయబడిందని, అప్పటి నుండి పూర్తిగా భారత ప్రభుత్వం ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆధీనంలోకి వచ్చిందన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ మొదటి ప్రపంచ యుద్ధం తర్వాత ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కోవడానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 1 ఏప్రిల్ 1935న స్థాపించబడిందని, నోట్ల జారీలో ఆర్ బి ఐ గుత్తాధిపత్యాన్ని కలిగి ఉందన్నారు. అనంతరం 27 మంది విద్యార్థులకు బ్యాంక్ విధి విధానాలపై పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను అందజేశా రు. కార్యక్రమంలో ఆర్ వెంకన్న బాబు, కే పార్వతి, వి జ్ఞాన కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బాలత్రిపుర సుందరి అమ్మవారికి సారె అందజేత...



**అక్షరవిజేత,భీమవరం :** భీమవరం మెంటేవారి తోట లోని శ్రీబాలత్రిపురసుందరి అమ్మవారి కి భక్తులు సారె అందించారు. వసంత నవ రాత్రులను 5 రోజు గురువారం ఆలయ అభివృద్ధి కమిటి అధ్వర్యంలో అర్చకులు కొమ్ము శ్రీనివాస్ అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు.పట్టణానికి చెంది న కడియం సతీష్ కుమార్, రామ అరుణ నాగ ఫణిజ దంపతులచే అమ్మవారికి శ్రీచక్రార్చన, కుంకుమార్చన, నక్షత్ర హారతులు పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి సారె అందించి భక్తులకు పంపిణి చేశారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించు కున్నారు. ఆలయ కమిటీ సభ్యులు, బాల త్రిపుర సుందరి మహిళ సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# యువకుడు అదృశ్యమైన ఘటనపై కేసు నమోదు....

**కోటనందురు ఎస్సై రామకృష్ణ.**



**అక్షర విజేత కోటనందూరు:**కాకినాడ జిల్లా, తుని నియోజకవ ర్గం కోటనందూరు మండలం కోటనందూరు మండలం లోని కాకరాపల్లి గ్రామానికి చెందిన యువకుడు అదృశ్య మైన ఘటనపై కేసు నమోదు అయినదని కోటనందూరు ఎస్ఐ టీ. రామకృష్ణ తెలిపారు.వివరాల్లోకి వెళితే, ఫిర్యాదుదారు పాలూ రి బెన్నేష్ ఏ వాసు,వయసు 45 సంవత్స రాలు,కులం: వైశ్య, నివాసం:కాకరపల్లి గ్రామం, కోటనం దూరు మండలం తన కుమారుడు పాలూరి వెంకట ఫణీంద్ర,వయసు (స్పష్టత అవస రం), సుమారు రాత్రి 07:30 గంటలకు బాత్రూమ్‌కి వెళు _న్నానని ఇంటినుంచి వెళ్లి తిరిగి రాలే దని తెలిపారు.పరిసర ప్రాంతాల్లో స్వయంగా శోధించినప్పటికీ ఆచూకీ లభించకపోవడంతో ఈ రోజు అంటే 03.04.2025 ఉదయం 08:30 గంటలకు పోలీస్‌స్టేషన్‌కి వచ్చి ఫిర్యాదు చేసిన ట్లు దీనిపై కోటనందూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై తెలిపారు.మిస్సింగ్ యువకుడి ఆచూకీ గుర్తించేందుకు అన్నివిధాలుగా అన్వేషణ చర్యలు చేపట్టినట్లు ఎస్ఐ తెలియజేశారు.

# జిల్లా ఆర్యవైశ్య మహాసభ జాయింట్ సెక్రటరీగా వెంకటకృష్ణారావు.



**అక్షర విజేత కోటనందూరు:**కాకినాడ జిల్లా, తుని నియోజకవర్గం కోటనం దూరు మండలం ఆర్యవైశ్య మహాసభ జాయింట్ సెక్రటరీగా కోటనందూరు గ్రామానికి చెందిన వెలగా వెంకట కృష్ణారావు ఎన్నుకున్నారు. ఈరోజు కాకినాడలో జరిగిన మహాసభలో ప్రకటించారు. ఉదయం కోటనం దూరు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వీరబాబు ఆధ్వర్యంలో సుమారు 150 మంది ఆర్యవైశు ్యలు కాకినాడ సభకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఉన్నప్పుడు ఆర్యవైశ్యులకు సరైన సేవలు అందుబాటులో ఉండేవి కావని, జిల్లాల విభజన వల్ల ఆర్యవైశ్యుల కు సేవలు అందుబాటులోకి వచ్చాయని, ఈరోజు కాకినాడ జిల్లా మహాసభకు వెళుతున్నామని తెలియజేశారు. కాకినాడలో జరిగిన మహాసభలో నన్ను జాయింట్ సెక్రటరీగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఆర్యవైశ్యులకు మరిన్ని సేవలు చేసుకుంటానని తెలియజేశారు.

# విశాఖ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు



**అక్షర విజేత గోపాలపట్నం::** స్థానిక విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల లో ఉన్న పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు బ్రేక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆద్వర్యంలో క్యాం పస్ ఇంటర్వ్యూలు నిర్వహించబడ్డాయి,ఈ క్యాంపస్ ఇంటర్వ్యూలలో 49 మంది విద్యార్థులు అర్హత సాధించారు,ఉద్యోగ అవకాశం పొందిన విద్యార్థులకు వార్షిక వేతనం 2.8 లక్షల రూపా యలు ఉంటుందని కంపెనీ ప్రతినిధులు తెలియజేశారు, ఈ ఎంపికైన విద్యార్థినీ విద్యార్థు లను కళాశాల చైర్మన్ జి సత్యనారాయణ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ పి.ప్రసాద్ ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్ డా. జీ.వి ప్రదీప్ వర్మ అభినందనలు తెలిపారు,అదేవిధంగా విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ఈ క్యాంపస్ ఇంటర్వ్యూలు కళాశాల డీన్ సిడిసి వర్మ, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ టీం ఎం సుదీప్తి, MDK.శరణ్య, p.మోహన్ కృష్ణ పర్యవేక్షణలో నిర్వహించబడ్డాయి ఈ కార్యక్ర మంలో వివిధ విభాగాలు అధిపతులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు సిబ్బందిపాల్గొన్నారు

# పాఠశాలల బలోపేతానికి కృషి వైసిపి. ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి

**నియోజకవర్గ పరిధిలోని మండల విద్యాశాఖ అధికారులతో ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి. సమీక్ష**





**అక్షర విజేత మంత్రాలయం:**అక్షరాస్యతలో వెనుకబడిన పశ్చిమ ప్రాంతమైన మంత్రాలయం నియోజకవర్గ పరిధిలోని పాఠశాలల బలోపేతానికి తనవంతుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే వై. బాలనాగి రెడ్డి. పెర్కొన్నారు. గురువారం రాంపురంలోని స్థానిక ఎమ్మెల్యే స్వగృహం నందు నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాల విద్యాశాఖ అధికారులతో వై. బాలనాగిరెడ్డి. అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. జీవో నెంబర్ 117 రద్దుతో క్లస్టర్ రీ ఆర్గనైజేషన్ ద్వారా ప్రాధమిక,ఉన్నత పాఠశాలల యందు విద్యార్థులకు అనుగుణంగా ఎంతమంది ఉపాధ్యాయుల అవసరం,విద్యార్థులకు మౌళిక సదుపాయాల కల్పన వంటి వివిధ అంశాలపై విద్యాశాఖ అధికారులు సమర్పించిన నివేదికలపై ఎమ్మెల్యే. వై బాలనాగిరెడ్డి. అడిగి తెలుసుకున్నారు.ముఖ్యంగా తల్లిదండ్రులు వలసలకు వెళ్ళితే, చదువుకొనే విద్యార్థి, విద్యార్థులను వలసబాట పట్టకుండా ఉండేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో మంత్రాలయం,కోసిగి, కౌతాళం,పెద్దకడుబూరు మండలాల ఎంఈఓలు రాఘన్న,రామాంజనేయులు,శోభారాణి,సువర్ణ సునీయం,రామ్మూర్తి, మంత్రాలయం మండల కన్వీనర్ బీమారెడ్డి,పిఏ వెంకట్రామిరెడ్డి. తదితరులు పాల్గొన్నారు.



# పి జి ఆర్ ఎస్ ఫిర్యాదుల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి...

**అక్షరవిజేత,భీమవరం:**బుధవారం కలెక్టరేట్ పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి జిల్లా అధికారులతో ప్రత్యక్షంగా సమావేశమై, డివిజన్, మండల స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్లతో వెబ్ ఎక్స్ ద్వారా పి జి ఆర్ ఎస్ పిటీషన్లు పరిష్కారంపై శాఖల వారి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ గత రెండు నెలల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజలు నుండి స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులు అలసత్వం వహిస్తున్నట్లు అనిపిస్తుందని, నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తప్పవు అన్నారు. పిజిఆర్ఎస్ పెండింగ్ దరఖాస్తులపై జిల్లా కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నుండి క్షేత్రస్థాయి అధికారులకు తెలియపరిచిన స్పందన అంతంత మాత్రం గానే ఉంటుందనే విషయం నా దృష్టికి వచ్చిందని, ఇది సరైనది కాదని, అందరూ సమిష్టిగా పనిచేస్తేనే జిల్లా అన్ని అంశాల్లో ముందంజలో ఉంటుందన్నారు. సమస్యల పరిష్కారంపై జిల్లా




అధికారులు కంట్రోల్ రూమ్‌కి వెళ్లి అక్కడ పనిచేస్తున్న సిబ్బందికి తగు సూచనలు తెలియజేసి సమస్యలు వేగవంతంగా పరిష్కార చర్యలు తీసుకోవచ్చు అన్నారు. కొన్ని శాఖల్లో ఫిర్యాదులు ఎక్కువ శాతం పెండింగ్ ఉన్నాయని వాటి పరిష్కారానికి సంబంధించిన అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి అధికారి ఒక అరగంట సమయం ఫిర్యాదుల పరిష్కారానికి కేటాయించాలని సూచించారు. జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు మరియు మున్సిపల్ కమిషనర్లు క్షేత్రస్థాయిలో పర్యటించి ఫిర్యాదు దారుని సంప్రదించి నిర్ణీత గడువులోగా సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని చూపాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు.ఈ సమావేశంలో డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా గ్రామ ,వార్డు సచివాలయ అధికారి వై.దోసిరెడ్డి, డ్వామా పిడి.డా.కె సిహెచ్ అప్పారావు, డి పి ఓ కె.అరుణ శ్రీ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, సిపిఓ కె.శ్రీనివాసరావు, ఐసిడిఎస్ పిడి బి.సుజాత రాణి,జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి జి.గణపతి రావు, గృహ నిర్మాణ శాఖ ఇఇ జి.పిచ్చయ్య, మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో పెద్ద ఎత్తున ఉపాధి హామీ పనులను చేపట్టి పని దినాలను కల్పించడంతో పాటు, తద్వారా మౌలిక వసతులకు అవసరమైన నిధులను సమకూర్చుకోవడం జరుగుతుంది

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి....**

**అక్షరవిజేత,భీమవరం:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం జిల్లాలో విజయవంతంగా అమలు చేస్తున్నామని, డెల్టా జిల్లా అయినప్పటికీ రెట్టింపు పని దినాల కల్పనతో జిల్లా ముందంజలో ఉందన్నారు. జిల్లాలో 1,81,101 జాబ్ కార్డులు నమోదుకాబడ్డాయ న్నారు.2024 - 25 ఆర్థిక సంవత్సరంలో 39 లక్షల పని దినాలు లక్ష్యం కాగా 37.71 లక్షల పని దినాలు కల్పించి 96.69 శాతానికి పైగా లక్ష్యం సాధించి పని కోరిన 1,02,792 కుటుంబాలకు పని కల్పించడం జరిగిందన్నారు. దీనిలో ఎస్సీ వర్గాలకు 28.66 శాతం, ఎస్టీ వర్గాలకు 0.87 శాతం, మహిళలకు 55.45 శాతం పని దినాలను కల్పించడం జరిగిందన్నారు. జిల్లాలో 2,611 దివ్యాంగులకు జాబ్ కార్డులు ఉండగా పని కోరిన 1,344 మందికి పని కల్పించబడిందన్నారు. కుటుంబానికి సగటున 36.68 రోజుల ఉపాధి కల్పించగా, 100 రోజులు పూర్తి చేసుకున్న కుటుంబాలు 4,239 ఉన్నాయని, రాష్ట్ర సగటు వేతన రేటు రూ.255.55/- లు ఉండగా, జిల్లాలో వేతన రేటు రూ.268.46/- లుగా నమోదయిందన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు చెల్లించిన వేతనాలు రూ.101.23 కోట్లు కాగా, మెటీరియల్ వ్యయం రూ.44.82 కోట్లు, జీతభ త్యాలు నిర్వహణ మొదలగు పరిపాలన వ్యయంతో కలుపు కొని మొత్తం రూ.152.68 కోట్లు వ్యయం చేయడం జరిగిందన్నారు. 2024 - 25 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పథకం నిధులతో మొత్తం 33 వేల పనులు చేపట్టగా, 25 వేల పనులు పూర్తి చేసుకోవడం జరిగిందని, వీటిలో ఫీల్డ్ చానల్స్, ఫీడర్ చానల్స్, మేజర్, మైనర్, డిస్ట్రిబ్యూటరీ చానల్స్ లో పూడికతీత ప్రాజెక్టు కింద సుమారు 20వేల కిలోమీటర్ల పొడవైన పూడికతీత పనులు చేపట్టడం ద్వారా సాగునీటి అడ్డంకులను తొలగించడం



జరిగిందన్నారు. అలాగే పండ్ల తోటల భూముల్లో రింగ్ ట్రెంచ్ త్రవ్వకం పనులు చేపట్టి ఉపాధి కల్పనతో పాటు పండ్ల తోటలకు నీటి ఎద్దడి తగ్గించ డం జరిగిందన్నారు. త్రాగునీటి చెరువులు, సాగునీటి చెరు వులు, పశువుల చెరువుల పునరుద్ధరణ పనులు చేపట్ట డం ద్వారా పని దినాల కల్పన తో పాటు, త్రాగు సాగు నీటి లభ్యత మరింత సులభతరం చేయడం జరిగింది. పండ్ల తోటల పెంపకం ప్రాజెక్టు కింద 162 ఎకరాల్లో కొబ్బరి మామిడి జామ మొదలగు పంటలకు ప్రోత్సాహం ఇచ్చి ఎస్సీ ఎస్టీ. సన్న-చిన్న కారు రైతుల జీవనోపాధి మెరుగుపరచడం జరిగిందన్నారు. బ్లాక్ ప్లాంటేషన్ క్రింద 58.3 ఎకరాల్లో కొబ్బరి మొక్కల పెంపకం విస్తృతంగా చేపట్టి చెరువుగట్లను బలోపేతం చేయడమే కాకుండా గ్రామపంచాయతీలకి ఆదాయ సమకూర్చడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా 53.66 కిలోమీటర్ల పొడవున సిసి రోడ్లు, 1.36 కి.మీ విఐపిఎం రోడ్లు, 2.80 కి.మీ బి.టి రోడ్లు నిర్మించి మొత్తం 348 పనులు పూర్తి చేసి సుమారు రూ.29.68 కోట్ల చెల్లింపులు చేయడం జరిగిందన్నారు. అలాగే 772 పశువుల షెడ్లు నిర్మాణం చేపట్టి నేటి వరకు 497 పనులు పూర్తి చేసి రూ.4,29,32,050/- ఖర్చు చేయడం జరిగిందన్నారు. ఇంకా జిల్లా మొత్తం 8,519 వివిధ పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. 2025 26 ఆర్థిక సంవత్సరంలోలి రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పంచ ప్రాధాన్యాలలో భాగంగా జిల్లాలో 40 లక్షల పని దినాల లక్ష్యసాధనతో పాటు మూగ జీవాలకు 140 నీటి తొట్టెలు నిర్మించుటకు సుమారు రూ.50 లక్షల వ్యయంతో అంచనాలు తయారు చేసి ఏప్రిల్ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని నిర్దేశించుకున్నామని, ప్రస్తుతం పశు సంవర్ధక శాఖ ద్వారా నిర్మాణ ప్రాంతాల గుర్తింపు జరుగుతుందని తెలిపారు. అదే విధంగా 20 వేల కిలోమీటర్ల పొడవైన పూడికతీత పనులు, 200 ఎకరాల్లో పండ్ల తోటల పెంపకం పనులు, పశుగ్రాస పెంపకం పనులు, త్రాగునీటి సాగునీటి చెరువుల పునరుద్ధరణ పనులు చేపట్టాలని, ప్రభుత్వం గుర్తించిన వేతనం రూ.307/- లు సాధించే దిశగా, మౌలిక వసతుల కల్పనకు కార్యా చర ణ రూపొందించడం జరుగు తుందని తెలిపారు.గత ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ లక్ష్యాలను విజయవంతం చేయడానికి కృషిచేసిన డ్వామా పిడి డాక్టర్ కెసిహెచ్ అప్పారావు, ఎంపీడీవోలు, అదనపు ప్రోగ్రాం అధికారులకు, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ లకు, టెక్నికల్ అసిస్టెంట్ లకు, బేర్ ఫూట్ టెక్నీషియన్లకు, క్షేత్ర సహాయకులకు, మేట్లు అందరికీ జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో కూడా ఎన్ ఆర్ జి ఎస్ పనుల లక్ష్యాలకు మించి సాధించి రాష్ట్రంలోనే జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# టర్కీలో విమానం ఎమర్జెన్సీ ల్యాండింగ్.. చిక్కుకున్న భారతీయ ప్రయాణికులు

న్యూఢిల్లీ: లండన్ నుంచి ముంబైకి బయలుదేరిన అట్లాంటిక్ విమానం టర్కీలోని దియార్‌బాకిర్ ఎయిర్‌పోర్ట్‌లో అత్యవసరంగా ల్యాండ్ అయ్యింది. ఆ విమానంలో సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో సుమారు 200 మందికి పైగా భారతీయ ప్రయాణికులు అక్కడ చిక్కుకుపోయారు. (Indian flyers stuck) 16 గంటలకు పైగా పలు ఇబ్బందులు పడుతున్నారు. ఆ విమానం లోని ఒక ప్రయాణికుడు అస్వస్థతకు గురయ్యాడు. దీంతో టర్కీ ఎయిర్‌పోర్ట్‌లో ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేశారు. ఆ తర్వాత ఆ విమానంలో సాంకేతిక లోపం తలెత్తింది.కాగా, టర్కీలోని ఆ విమానాశ్రయం విమానాల రాకపోకలకు అనువుగా లేదు. దీంతో సాంకేతిక లోపం వల్ల ఆ విమానం అక్కడి నుంచి టేకాఫ్ కాలేకపోయింది. అలాగే ప్రత్యామ్నాయ ఏర్పాట్ల గురించి విమాన



సిబ్బంది వెల్లడించలేదు. ఈ నేపథ్యంలో ఆ విమానంలోని ప్రయాణికులు ఖాళీగా ఉన్న చిన్న టెర్మినల్ బిల్డింగ్‌లో 16 గంటలకుపైగా వేచి ఉన్నారు. చిన్న పిల్లలు, మహిళలతోపాటు అనారోగ్యంతో బాధపడుతున్న వారు కూడా ప్రయాణికుల్లో ఉన్నారు.మరోవైపు ఆ విమానంలో 200 మందికిపైగా భారతీయ ప్రయాణికులున్నారు. వీరిలో ఎక్కువగా మహారాష్ట్రకు చెందిన వారే. దీంతో ఈ విషయాన్ని సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ దృష్టికి తీసుకెళ్లారు. సహాయం చేస్తామని ఆయన హామీ ఇచ్చినట్లు ఒక ప్రయాణికుడు తెలిపాడు. అలాగే భారతీయ ప్రయాణికులకు సహాయం కోసం ఒక నోడల్ అధికారిని పౌర విమానయాన మంత్రిత్వ శాఖ నియమించినట్లు సమాచారం.

## మీ గుండె ఎల్లకాలం సురక్షితంగా ఉండాలంటే..ఈ ఆహారాలను తినాలి..!



మన శరీరంలో అన్ని అవయవాలు ఆరోగ్యంగా ఉండాలంటే మనం ఆరోగ్యకరమైన ఆహారాలను తీసుకోవాల్సి ఉంటుంది. రోజూ వ్యాయామం చేయడంతోపాటు వేళకు నిద్రించడం, తగినన్ని నీళ్లను తాగడం కూడా చేయాలి. అప్పుడే మనం ఆరోగ్యంగా ఉంటాం. అయితే చాలా మంది రోజూ ఎంత వ్యాయామం చేసినా, వేళకు నిద్రించినా కూడా ఆహారం విషయంలో పొరపాట్లు చేస్తుంటారు. సరైన ఆహారాన్ని తీసుకోరు. ఇది అనారోగ్య సమస్యలకు దారి తీస్తుంది. ముఖ్యంగా సరైన ఆహారాన్ని తినకపోతే శరీరంలో కొలెస్ట్రాల్ చేరుతుంది. ఇది వచ్చినట్లు కూడా తెలియదు. పైకి ఆరోగ్యంగానే కనిపిస్తారు. కానీ కొలెస్ట్రాల్ చాప కింద నీరులా ఎక్కువవుతుంది. ఇది చివరకు గుండె పోటును కలగజేస్తుంది. అయితే ఇలా జరగకుండా ఉండాలంటే మనం తినే ఆహారం విషయంలో అనేక మార్పులు చేసుకోవాలి.

వెల్లుల్లి..రోజువారి ఆహారంలో వెల్లుల్లిని తీసుకుంటే గుండె ఆరోగ్యంగా ఉంటుంది. రోజూ ఉదయం పరగడుపునే 2 పచ్చి వెల్లుల్లి రెబ్బలను దంచి తినాలి. వెల్లుల్లి ఘాటు ఎక్కువగా ఉంటుంది అనుకుంటే కాస్త తేనె కలిపి తినవచ్చు. వెల్లుల్లిని రోజూ తినడం వల్ల రక్త సరఫరా మెరుగు పడుతుంది. రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. ముఖ్యంగా కొలెస్ట్రాల్ తగ్గుతుంది. దీని వల్ల గుండె పోటు రాకుండా నివారించవచ్చు. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. అలాగే రోజూ రాత్రి పూట భోజనం చేసిన అరంతరం ఒక లవంగాన్ని నోట్లో వేసుకుని నమిలి తినాలి. లవంగంలో అనేక యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్‌ను తగ్గించేందుకు దోహదం చేస్తాయి. దీంతో రక్త నాళాలు ఆరోగ్యంగా ఉంటాయి. గుండె పోటు రానీయకుండా చూస్తాయి.

వాల్ నట్స్..గుండె ఆరోగ్యానికి వాల్ నట్స్ ఎంతో దోహదం చేస్తాయి. గుప్పెడు వాల్ నట్స్‌ను రాత్రి పూట నీటిలో నానబెట్టి మరుసటి రోజు ఉదయం తినాలి. ఇలా రోజూ వాల్ నట్స్‌ను తింటే కొలెస్ట్రాల్ తగ్గుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. వాల్ నట్స్ వల్ల మెదడు యాక్టివ్‌గా కూడా మారుతుంది. జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెరుగుతాయి. నాడీ మండల వ్యవస్థ చురుగ్గా, ఆరోగ్యంగా ఉంటుంది. ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మైండ్ రిలాక్స్ అవుతుంది. రాత్రి పూట నిద్ర చక్కగా పడుతుంది. గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో దానిమ్మ పండ్లు ఉపయోగపడతాయి. ఇవి రక్త నాళాల్లో ఉండే అడ్డంకులను తొలగించి రక్త సరఫరాను మెరుగు పరుస్తాయి. దీంతో రక్త ప్రసరణ మెరుగు పడుతుంది. హార్ట్ బ్లాక్స్ ఏర్పడవు. హార్ట్ ఎటాక్ రాకుండా అడ్డుకోవచ్చు.

పచ్చి ఉల్లిపాయలు..ఆలివ్ నూనె ఖరీదు ఎక్కువగా ఉంటుంది. కానీ ఇది గుండెకు ఎంతో మేలు చేస్తుంది. ఆలివ్ నూనెలో మన ఆరోగ్యానికి మేలు చేసే ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ఇవి గుండెను సంరక్షిస్తాయి. గుండె పోటు రానీయకుండా చూస్తాయి. తరచూ ఆలివ్ ఆయిల్‌ను ఆహారంలో భాగం చేసుకుంటే మంచిది. అలాగే రోజూ ఆహారంలో పచ్చి ఉల్లిపాయలను తినాలి. ఇవి కూడా కొలెస్ట్రాల్‌ను నియంత్రించేందుకు ఎంతో ఉపయోగపడతాయి. గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. ఉదయం బ్రేక్ ఫాస్ట్‌లో భాగంగా తరచూ ఓట్స్‌ను తినాలి. వీటి వల్ల గుండె సురక్షితంగా ఉంటుంది. అలాగే ఏ సీజన్‌లో లభించే పండ్లను ఆ సీజన్ లో తింటుండాలి. ఇవి రోగ నిరోధక శక్తిని పెంచడమే కాకుండా గుండె ఆరోగ్యంగా ఉండేలా చూస్తాయి. ఈ విధంగా మీ ఆహారంలో పలు చిన్న చిన్న మార్పులు చేసుకుంటే మీ గుండె ఎల్లకాలం సురక్షితంగా ఉంటుంది.

## యువతి మిస్సింగ్ అయిన ఘటనపై కేసు నమోదు...

**నందు ఎస్ఐ రామకృష్ణ.**



**అక్షర విజేత కోటనందూరు :**కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం కోట నందూరు మండలంలోని కాకరపల్లి గ్రామానికి చెందిన యువతి మిస్సింగ్ అయిన ఘటనపై కేసు నమోదైంది. ఈ మేరకు కోటనందూరు ఎస్ఐ శ్రీ టీ. రామకృష్ణ తెలియజేశారు.వివరాల్లోకి వెళితే, శేక్ మేరభీ వైఫ్ ఆఫ్ బాబ్జీ, వయసు 36 సంవత్సరాలు, ముస్లిం, ఆర్/ఓ కాకరపల్లి గ్రామం, కోటనందూరు మండలం ఆమె తన కుమార్తె శేక్ నాగీనా, వయసు 19 సంవత్సరాలు, ముస్లిం, కే.ఈ. చెన్నయపాలెం గ్రామానికి చెందినవారు మరియు ప్రస్తుతం కాకరపల్లిలో నివాసం ఉంటున్నారని తెలియజేశారు. నాగీనా 10వ తరగతి వరకు చదివి ప్రస్తుతం ఇంట్లో ఉంటోంది.గత 02.04.2025 సాయంత్రం సుమారు 6:30 గంటల సమయంలో “విన్నీలు కొనేందుకు కోటనందూరు సెంటర్‌కి వెళ్తున్నా” అని ఇంటినుంచి బయలుదేరిన ఆమె తిరిగి ఇంటికి రాలేదని ఫిర్యాదు చేశారు. తల్లిదండ్రులు సెంటర్‌లోని షాపుల వద్ద వెతికినప్పటికీ ఆమె ఆచూకీ కనుగొనలేకపోయారు.ఇంటినుంచి వెళ్ళేటప్పుడు శేక్ నాగీనా గులాబీ రంగు పంజాబీ డ్రస్ ధరించి, సుమారు 5.5 అడుగుల ఎత్తు కలిగి ఉన్నట్లు తెలియజేశారు. ఈ ఘటనపై కోటనందూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. యువతిని కనుగొనడానికి పోలీసు శాఖ అన్వేషణ చర్యలు చేపట్టారు.

## ప్రేమోన్మాది దాడికి గురై న యువతిని పరామర్శించిన గంటా



**అక్షర విజేత విశాఖ బ్యూరో::** విశాఖ మదురవాడలో ప్రేమోన్మాది నవీన్ దాడికి గురై తీవ్రగాయాల తొ చికిత్స పొందుతున్న యువతి దీపిక ను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పరామర్శిం చారు,మెరుగైన వైద్యం అదించాలని వైద్యులకు సూచించారు, బాధితురాలికి ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు, గంటాతొ పాటు ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు ఉన్నారు.

## స్వామి వారి పెళ్ళికి రండి--గంటాకు ఆహ్వానం

**అక్షర విజేత సింహాచలం::** శ్రీ శ్రీ శ్రీ వరహాలక్ష్మీ నరసింహ స్వామి వారి వార్షిక కళ్యాణంకు అలాగే చందనో త్సవంకు రావాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ను ఆహ్వానిం చారు సింహాచలం దేవస్థానం ఈవో సుబ్బారావు,ఈ నేల ఎనిమిదిన జరుగ నున్న అప్పన్నస్వామి వార్షిక కళ్యాణం కు రావాలంటూ పెండ్లి పత్రిక అందజేసి ఆహ్వానం పలికారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ



స్వామి వారి కల్యాణం లొ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని ఈవో కు సూచించారు,కార్యక్రమంలో ఎఈవొ ఆనంద్ కుమార్ పాల్గొన్నారు.

## నాటు సారా తయారీ మరియు బెల్ట్ షాపులపై ఎక్సైజ్ సీఐ అశోక్ హెచ్చరిక



**అక్షరవిజేత., చింతలపూడి:-**ఎవరైనా నాటు సారా కాస్తున్నారని సమాచారం వస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అలాగే నాటు సారా తయారీకి ముడు సరుకులు ఎవరైనా అమ్మినట్లు తెలిస్తే వారిపై క్రిమినల్ కేసులు పెడతామని ఎక్సైజ్ సీఐ అశోక్ తెలిపారు ఎవరైనా గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారని మాకు సమాచారం వస్తే వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అలాంటి వారిని ఉపేక్షించేది లేదని ఆయన అన్నారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నవోదయ 2.0 మరియు బెల్ట్ షాపులు నిర్మూలన దిశగా అడుగులు వేస్తున్నారని తెలిపారు ఎవరైనా నాటు సారా కాస్తూ పట్టుబడిన బెల్ట్ షాపులు అమ్ముతూ పట్టుబడిన వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు

## వంటల్లో వాడే వెనిగర్.. దీంతో కలిగే ప్రయోజనాలు తెలిస్తే ఆశ్చర్యపోతారు..

వెనిగర్.. వంటల్లో ఉపయోగించే దీని గురించి మీరు ఎక్కువగా వినే ఉంటారు. వెనిగర్‌ను ఒక ఆమ్ల ద్రావకంగా చెప్పవచ్చు. ఇథనాల్‌ని ఫర్మెంటేషన్ చేసి దీన్ని తయారు చేస్తారు. ఇందులో ఎసిటిక్ యాసిడ్ లేదా ఇథనోయిక్ యాసిడ్ ఉంటుంది. వెనిగర్ పీహెచ్ విలువ 2.4 నుంచి 3.4 మధ్య ఉంటుంది. కనుక దీన్ని దృఢమైన ఆమ్లంగా చెప్పవచ్చు. టేబుల్ వెనిగర్‌లో 4 నుంచి 8 శాతం, పికిల్ వెనిగర్‌లో 18 శాతం వరకు ఎసిటిక్ యాసిడ్ ఉంటుంది. విదేశీయులు ఊరగాయలను వెనిగర్‌తో తయారు చేస్తారు. వెనిగర్‌లో అసిటిక్ యాసిడ్‌తోపాటు టార్టారిక్ యాసిడ్, సిట్రిక్ యాసిడ్ ఉంటాయి. 100 గ్రాముల వెనిగర్ 18 క్యాలరీల శక్తిని అందిస్తుంది. వెనిగర్‌లోనూ చాలా రకాలు ఉంటాయి. అయితే సాధారణ వెనిగర్‌ను ఎక్కువ శాతం మంది ఉపయోగిస్తారు. ఇందులో ఔషధ గుణాలు ఉంటాయి. ఇవి మనకు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి.వెనిగర్‌ను రాయడం వల్ల ఎండ కారణంగా కందిపోయిన చర్మం తిరిగి సాధారణ రూపాన్ని పొందుతుంది. వేడి, మంట, దురద తగ్గిపోతాయి. చల్లదనం కోసం వెనిగర్ ను ఉపయోగిస్తారు. గాయాలు లేదా పుండ్లకు కూడా దీన్ని వాడుతారు. దీంతో అవి త్వరగా మానుతాయి. వెనిగర్‌ను తరచూ తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్‌తోపాటు ట్రై గ్లిజరైడ్స్ తగ్గుతాయి. బీపీని తగ్గించే గుణం వెనిగర్‌కు ఉంది. రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూస్తుంది. రోజూ ఆహారంతో కొద్దిగా వెనిగర్‌ను సేవిస్తుంటే డయాబెటిస్ రోగుల్లో షుగర్ లెవల్స్ అదుపులో ఉంటాయి. వెనిగర్‌ను తీసుకోవడం వల్ల ఆకలి తగ్గుతుంది. కడుపు నిండిన భావనను కలిగిస్తుంది. దీంతో అధికంగా ఆహారం తీసుకోకుండా జాగ్రత్త పడవచ్చు. ఇది బరువు తగ్గేందుకు సహాయ పడుతుంది.

క్యాన్సర్ కణాలను నాశనం చేసేందుకు..పొట్టలో నులి పురుగుల సమస్య ఉన్నవారు వెనిగర్ ను తీసుకుంటే ఉపశమనం లభిస్తుంది.చర్మ ఇన్‌ఫెక్షన్లను తగ్గించేందుకు కూడా వెనిగర్ పనిచేస్తుంది. ఇన్‌ఫెక్షన్లపై వెనిగర్‌ను రాస్తుంటే త్వరగా నయమవుతాయి. వెనిగర్‌ను తీసుకోవడం వల్ల క్యాన్సర్ కణాల పెరుగుదలను అడ్డుకోవచ్చు.


Printed, published and owened by B.ANILKUMAR,H.NO:2-6, tharigoppula,jangaon dist; pin : 506224, Telangana state.published at DAIWIK PUBLICATIONS Pvt.ltd. printed at SNEHITHA PRINTERS, H.NO: 2-6, tharigoppula,jangaon Dist.pin : 506224, Telangana state.Editor : B.ANILKUMAR,Title code : TELTEL/2021/81079 ,Cell : 7702866885.vijethatelugudaily@gmail.com